
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్
బుధవారం 16, ఆగస్టు 2017, పేజీలు 20



జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి, జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎస్పీ రెమా రాజేశ్వరి



ప్రసంగిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

జిల్లా అభివృద్ధికి మహాయజ్ఞం

- బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు
- హరితహారం కింద 52,37,734 మొక్కలు నాటాం
- డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద 1310 ఇళ్ల నిర్మాణాల పూర్తి
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి
- పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకం ఆవిష్కరణ



3

"మహోన్నత చరిత్ర కలిగిన మహబూబ్‌నగర్ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తోంది. జిల్లా ప్రజల జీవన ప్రమాణాలు పెంచి, అభివృద్ధి ఫలాలు అందరికీ పంచే మహా యజ్ఞాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నాం" అని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం చేశారు. మంత్రికి పోలీస్ బెటాలియన్ గౌరవ వందనం సమర్పించింది. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి సందేశాన్నిచ్చారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి అనే జోడెడ్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బండ్లను వేగంగా ప్రగతి వైపు నడిపిస్తున్నామని అన్నారు. జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి అందరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. పతాకావిష్కరణలో కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎస్పీ రెమా రాజేశ్వరి, జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, ఎమ్మెల్యేలు వి.శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ శివకుమార్‌నాయుడు పాల్గొన్నారు.

- మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి



డప్పు కొడుతున్న కళాకారుడు

జాతీయ జెండాతో విద్యార్థిని



విద్యార్థుల నృత్య ప్రదర్శన

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా పురస్కారాలు పొందిన వారు ఇలా...



బీ.శ్రీనివాస్, ఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్,



బి.పార్థసారథి, తహసీల్దార్, నారాయణపేట
ఎస్ .శ్రీశైలం, జూనియర్ అసిస్టెంట్, రెవెన్యూపేట,
కోట్ల వెంకటేశ్వర్లు డీఆర్‌వో, మహబూబ్‌నగర్
బి. దేవ్‌సింగ్, కమిషనర్, మున్సిపాల్టీ, మహబూబ్‌నగర్
శారదాప్రియదర్శిని డీఎస్‌వో, సివిల్ సప్లయిస్ మహబూబ్‌నగర్
వి. సరోజినీదేవి, హార్టికల్చర్ డిప్యూటీడైరెక్టర్, మహబూబ్‌నగర్
ఎం.సోమిరెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి, మహబూబ్‌నగర్
గంగిరెడ్డి జిల్లా అటవీశాఖాధికారి, మహబూబ్‌నగర్



డి.హరిశ్చంద్రారెడ్డి డీఎంఅండ్‌హెచ్ వో, మహబూబ్‌నగర్
వెంకన్న జిల్లా ట్రెజరీ అధికారి, మహబూబ్‌నగర్
టీవైఎల్ సత్యవాణి జిల్లా క్రీడలఅధికారి, మహబూబ్‌నగర్
ఎస్ .అశోక్ పంచాయతీరాజ్ ఈఈ, మహబూబ్‌నగర్
వై.సుచరిత జిల్లా వ్యవసాయాధికారి, మహబూబ్‌నగర్
డాక్టర్ జి.దుర్గయ్య జాయింట్‌డైరెక్టర్, పశు సంవర్థకశాఖ,మ.నగర్
గోవిందరాజు, ప్రాజెక్టు డైరెక్టర్, మహిళాశిశు సంక్షేమం(ఐసీడీఎస్)
బాలచందర్ తహసీల్దార్, కోస్గి
కె.జ్యోతి తహసీల్దార్, హన్వాడ
ఎస్ .జ్యోతి, తహసీల్దార్, భూత్పూర్



ఎంవీ ప్రభాకర్‌రావు తహసీల్దార్, మహబూబ్‌నగర్ అర్బన్
డీ.ప్రేమ్‌రాజ్ ఏవో, కలెక్టరేట్
వరప్రసాద్ నాయబ్ తహసీల్దార్, మక్తల్
ఆజమ్‌అలీ నాయబ్‌తహసీల్దార్, నవాబుపేట
శ్రీనివాసులు సీనియర్‌అసిస్టెంటు, జడ్చర్ల
రెహమాన్ సీనియర్‌అసిస్టెంట్, కలెక్టరేట్
హైదర్‌అలీ జూనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్
అంజయ్య జూనియర్ అసిస్టెంట్, తహసీల్‌ఆఫీస్‌మ.నగర్
పి.రవిశంకర్ వీఆర్వో, కలెక్టరేట్, మహబూబ్‌నగర్
సత్యం వీఆర్వో, తహసీల్ ఆఫీస్, నవాబుపేట



ఏ.జ్ఞానేశ్వర్‌రెడ్డి వీఆర్‌వో, తహసీల్ ఆఫీస్, జడ్చర్ల
వెంకటేశ్ గుప్తా తహసీల్దార్, మాగనూరు
జి.వెంకట్రామ్‌రెడ్డి డిప్యూటీతహసీల్దార్
మహ్మద్ హబీబుద్దీన్ జమేదార్
కే.రాంగోపాల్ గన్‌మెన్
శ్రీనివాస్‌గౌడ్ ఆఫీస్ సబార్డినేట్
శ్రీనివాస జోషి డిప్యూటీ తహసీల్దార్
యూ.రవీందర్‌రెడ్డి డీటీసీ, సీఐ, మ.నగర్
వై.రామకృష్ణ మహబూబ్‌నగర్ రూరల్, సీఐ
జి.లక్ష్మయ్య సీఐ, పీసీఆర్, మహబూబ్‌నగర్



కె.శ్రీనివాసులు ఎస్ఐ, అడ్డాకుల
పి.శ్రీకాంత్ రెడ్డి ఎస్ఐ, కోయిలకొండ
విజయ్‌కుమార్ ఎస్ఐ, ఊట్కూరు
ఏ.వెంకటేశ్వర్లు ఎస్ఐ, మక్తల్
జే.దేశ్యానాయక్ ఏఎస్ఐ,డీసీబీ, మహబూబ్‌నగర్
కే.కిష్యానాయక్ ఏఎస్ఐ,డీసీబీ, మహబూబ్‌నగర్
బి.ఆంజనేయులు హెడ్‌కానిస్టేబుల్, డీసీఆర్‌బీ,మహబూబ్‌నగర్
ఆరిఫ్ నవాజ్ హెడ్‌కానిస్టేబుల్, మహబూబ్‌నగర్ రూరల్
బి.అంజిలప్ప కానిస్టేబుల్, మద్దూర్
కే.కేశవులు గౌడ్ కానిస్టేబుల్, హన్వాడ



నరేందర్ గౌడ్ కానిస్టేబుల్, మరికల్
అబ్దుల్ కానిస్టేబుల్, నారాయణపేట
రాజశేఖర్ ఏఆర్‌హెడ్‌కానిస్టేబుల్, డీఏఆర్,మ.నగర్
ఎండీఇంతియాజ్‌హుసేన్ ఏఆర్‌కానిస్టేబుల్, డీఏఆర్, మహబూబ్‌నగర్
ఎండీ.సలీం హోంగార్డు, డీఏఆర్, మహబూబ్‌నగర్
టి.యాదమ్మ హోంగార్డు, డీఏఆర్, మహబూబ్‌నగర్
బి.నరసింగరావు ఎంపీడీవో అడ్డాకుల
జి.మున్ని ఎంపీడీవో, జడ్చర్ల
పి.రాఘవ ఎంపీడీవో, నర్వ
కె.శామప్ప ఫైర్‌మెన్ , అగ్నిప్రమాద నిరోధక శాఖ



టి.మధుసూదన్ రాజు సూపరింటెండెంట్, జిల్లాఉద్యానవనశాఖ
బి.బాలగంగాధర్‌రెడ్డి పబ్లిక్‌ప్రాసిక్యూటర్, మహబూబ్‌నగర్
జయచంద్ర ఏఈఈ, పీఆర్‌ఈడీ, మక్తల్
కే.శివకుమార్ డీఈఈ,పీఆర్‌ఈడీ, దేవరకద్ర
నాసిర్ సీనియర్‌అసిస్టెంట్, జిల్లాపరిశ్రమలకేంద్రం
బి.రాజేశ్ కుమార్‌జీ ఎంపీఎస్‌వో, ప్లానింగ్‌డిపార్ట్‌మెంట్, నర్వ
డాక్టర్ కేఎస్ నరేష్‌కుమార్ వెటర్నరీ అసిస్టెంట్‌సర్జన్ , మహబూబ్‌నగర్
డాక్టర్ ఖతాల్ అహ్మద్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ , సీసీకుంట
డాక్టర్ బి.నరోత్తమ్‌రెడ్డి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ , రాజాపూర్
శ్రీకాంత్ , ఆఫీస్‌సబార్డినేట్, రూరల్‌లైవ్‌స్టాక్ యూనిట్, ఎడవెల్లి



ఎస్.వెంకటేశ్వరి దేవాదాయశాఖ, ఇన్‌స్పెక్టర్, మహబూబ్‌నగర్
వెంకటేశ్ సర్వేయర్, భూత్పూర్, తహసీల్ ఆఫీస్
ఎస్.శోభ నాయబ్‌తహసీల్దార్, డీఎస్‌వో కార్యాలయం
బి.శంకరయ్య ఏఈ, నీటిపారుదల శాఖ, మహబూబ్‌నగర్
కే.కార్తీక్ టైపిస్ట్, నీటిపారుదల శాఖ, మహబూబ్‌నగర్
జి.మమత పీఈటీ, కేజీబీవీ, సీసీకుంట
గౌరమ్మ కేజీబీవీ స్పెషలాఫీసర్, మద్దూరు
ఆనందం చైర్మన్ స్కూల్‌మేనేజ్‌మెంట్ కమిటీ, గురుకుంట
సత్యనారాయణగౌడ్ ప్రధానోపాధ్యాయులు, జీయూపీఎస్,గురుకుంట
అజీజ్‌అహ్మద్ సీనియర్ అసిస్టెంట్, డ్వామా,మహబూబ్‌నగర్

రూ.56.95 కోట్ల ఆస్తుల పంపిణీ

రాజేంద్రనగర్:స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వయంసహాయక సంఘాలకు రూ.56.95 కోట్ల రుణాలను పంపిణీ చేశారు. మంగళవారం పరేడ్ మైదానంలో మంత్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. జిల్లాలోని మొత్తం 2972 సంఘాలకు ఈ రుణాలను అందజేశారు. పరేడ్ మైదానంలో ఆయా శాఖలు చేపడుతున్న పథకాలను వివరించేలా స్టాళ్లు ఏర్పాటు చేశారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ, మత్స్యశాఖ, అల్ప సంఖ్యాకుల వర్గాల సంక్షేమశాఖ, ఉద్యానపట్టుపరిశ్రమ శాఖ, జిల్లా వెనకబడిన తరగతుల శాఖ, గ్రామీణ పారిశుధ్య నీటి సరఫరా శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, అటవీశాఖ, వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, మహిళాశిశు సంక్షేమం, షెడ్యూల్డ్ కులాల శాఖ ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటుచేశారు.

● **ఆకట్టుకున్న శకటాలు**

పరేడ్ మైదానంలో నిర్వహించిన శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఆయా శాఖలు పోటీపడి శకటాలను తయారుచేశారు. శకటాలలో చేపడుతున్న పథకాలను కళ్లకు కట్టేలా రూపొందించారు. శకటాల ప్రదర్శనలో శకటాల ముందు కళాకారులు ఆటపాటలతో అలరించారు.

● పరేడ్ కమాండర్‌గా ఆర్‌ఐ దిలీప్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు గౌరవ వందనం సమర్పించారు. అంతకుముందు మంత్రి లక్ష్మారెడ్డి, కలెక్టర్ రోనాల్డ్‌రోస్, ఎస్పీ రెమా రాజేశ్వరి ప్రత్యేకంగా ముస్తాబు చేసిన వాహనంలో గౌరవ వందనం స్వీకరించారు. వేడుకల సందర్భంగా పోలీసులు భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. పరేడ్ మైదానంలోకి వచ్చే వారిని తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.

స్వాతంత్ర్య సమరయోధులను

సన్మానించిన మంత్రి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: దేశ 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, కలెక్టర్ రొనాల్డ్‌రోస్, జిల్లా పరిషత్ చైర్మన్ బండారి భాస్కర్, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ శివకుమార్‌నాయుడు, ఎస్పీ రెమారాజేశ్వరి తదితరులు స్వాతంత్ర్య సమరయోధులు ఈ. భీమయ్య, జాఫర్ సలీం, కేవీ రెడ్డి, సుకదాదేవి, వెంకటాచలపతి, సోనబాయిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

జిల్లా అభివృద్ధికి మహాయజ్ఞం

● **స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి**

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి: పంద్రాగస్టును జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభనుద్దేశించి మంత్రి లక్ష్మారెడ్డి ఉపన్యసించారు. కృష్ణా జలాలతో మహబూబ్‌నగర్ జిల్లాలోని బీడు భూములను సస్యశ్యామలం చేసి బంగారు పంటలు పండించేందుకు తమ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టిందన్నారు. రూ.35,200 కోట్లతో చేపట్టిన ఈ పథకం ద్వారా జిల్లాలోని 4.13 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ పథకం కింద మూడు ప్యాకేజీల్లో రూ.244.30 కోట్ల విలువైన పనులు జరిగాయని తెలిపారు. జిల్లాలోని 1.03 లక్షల ఎకరాలకు నీరందించే రాజీవ్ భీమా పథకం కింద ఈ వానాకాలం సీజన్ లో పూర్తి ఆయకట్టుకు నీరందించాలని నిర్ణయించామన్నారు. కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ యేడాది 50,250 ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.

హరితహారం కింద 1.57 కోట్ల మొక్కలు నాటేందుకు నిర్ణయం

హరితహారంకింద జిల్లాలో ఈ ఏడాది 1.57కోట్ల మొక్కలను నాటాలని నిర్ణయించామని మంత్రి తెలిపారు. వీటికి అదనంగా 43లక్షల టేకు మొక్కలు అందుబాటులో ఉంచామని చెప్పారు. ఇప్పటివరకు 52,37,734 మొక్కలు నాటామని పేర్కొన్నారు. అటవీశాఖ ద్వారా ఆర్ అండ్‌బీ రోడ్లకు ఇరువైపులా 100కిలోమీటర్ల మేర మొక్కలునాటే కార్యక్రమం చేపట్టామని, 44వ జాతీయ రహదారి ఇరువైపులా 57కిలోమీటర్ల మేర నాటిన మొక్కల సంరక్షణ చేపడతున్నామని పేర్కొన్నారు. జిల్లా కేంద్ర సమీపంలోని అప్పన్నపల్లి ఫారెస్ట్‌లో ఏర్పాటు చేసిన మయూరి ఎకో పార్క్‌ని మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.

మిషన్ కాకతీయ కింద 1.02 లక్షల ఆయకట్టు పునరుద్ధరణ

చెరువులు, కుంటల ద్వారా జిల్లాలోని 1.02 లక్షల ఎకరాల ఆయకట్టును పునరుద్ధరించేందుకు మిషన్ కాకతీయ పథకం చేపట్టామన్నారు. ఈపథకం కింద జిల్లాలో 2,463 చెరువులను పునరుద్ధరించాలని నిర్ణయించామని చెప్పారు. రెండు దశల్లో 927 పనులకుగాను రూ.140.96 కోట్లతో 687పనులను పూర్తి చేశామని, మూడోదశలో 431 పనులకుగాను, 69పనులు పూర్తయ్యాయన్నారు.

రూ.2,695 కోట్ల రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ

రుణమాఫీ పథకం కింద జిల్లాలోని 5,98,990 మంది రైతులకుగాను 4విడతల్లో మొత్తం రూ.2,695కోట్ల మాఫీ మొత్తం రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి పేర్కొన్నారు. 2015-16లో పంట నష్ట పరిహారం కింద 2,695మంది రైతులకు రూ.107కోట్ల మొత్తం ఇచ్చామన్నారు. ఈ వానాకాలంలో 1,313 టన్నుల విత్తనాలను రూ.1.93కోట్ల సబ్సిడీతో అందించామని, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రూ.14.07 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు.

గొర్రెల పంపిణీ పథకం

గొల్ల, కురుమ యాదవుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం సబ్సిడీపై అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకం అమల్లో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నదని, ఇప్పటివరకు 2,850 యూని ట్ల గొర్రెలను లబ్ధిదారులకు అందించా మని చెప్పారు.

త్వరలో 24 గంటల విద్యుత్

జిల్లాలో రైతులకు 24గంటల విద్యుత్ సరఫరాకు గాను రూ.3.70 కోట్లతో రెండు 33 కేవీ సబ్‌స్టేషన్లు, రూ.90 లక్షలతో మూడు 33 కేవీ ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయ్యాక వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. ఈయేడాది ఇప్పటి వరకు 1,382 బావులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని, ఐజేపీ కింద విద్యుదీకరణకు గాను రూ.5.95 కోట్లతో 399 కనెక్షన్లు ఇచ్చామన్నారు.

రూ.423.09 కోట్లతో ఆర్అండ్‌బీ పనులు

జిల్లాలో ఆర్అండ్‌బీ శాఖ ద్వారా రూ.423.09 కోట్ల మొత్తంతో రోడ్లు, బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. అనుసంధాన రహదారుల కింద 12పనులు, డబుల్ లైన్ల అభివృద్ధికి 80.30 కిలో మీటర్ల రోడ్లు, 13 వంతెనల నిర్మాణాలు, పాలమూరు బైపాస్ రోడ్డు నిర్మాణం ఈ శాఖ ద్వారా చేపట్టామని వెల్లడించారు.

3,583కుటుంబాలకు నల్లా కనెక్షన్లు

మిషన్ భగీరథ పథకం జిల్లాలో వేగంగా సాగుతుందని, ఈపథకం కింద మొదటి దశలో ఇప్పటికే 91 ఆవాసాల్లో 3,583 కుటుంబాలకు నల్లా కనెక్షన్లు ఇచ్చి నీటిని సరఫరా చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మొత్తం జిల్లాలో 2,58,312 కుటుంబాలకు నల్లా కనెక్షన్లు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఈ పథకం కింద రూ.1,240 కోట్ల వ్యయంతో 2,824 కిలోమీటర్ల పైపులైన్ పనులు, 79 ట్యాంకుల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 2,280 కిలోమీటర్ల పైపు లైన్ల పనులు, 22 ట్యాంకుల నిర్మాణాలు పూర్తిచేశామని పేర్కొన్నారు.

డబుల్‌బెడ్‌రూమ్ పథకం కింద 1,310 ఇళ్లనిర్మాణాల పూర్తి

డబుల్ బెడ్‌రూం పథకం కింద మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో 3మురికివాడల్లో 2,300మందికి ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. వీటితోపాటు ప్రతినియోజకవర్గంలో 1,400 గృహాల చొప్పున జిల్లాలో 7,317 ఇళ్ల మంజూరయ్యాయన్నారు. 1,310 నిర్మాణాలు పూర్తిచేశామని వెల్లడించారు.

మొదటి మెడికల్ కళాశాల జిల్లాకే రావడం గర్వకారణం

రాష్ట్రం ఏర్పాటయ్యాక రాష్ట్రంలోనే మొట్టమొదటి మెడికల్ కళాశాల జిల్లాకు తీసుకురావడం గర్వకారణమని మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. జిల్లాలో ఆస్పత్రులను ఆధునీకరించడం ద్వారా మరింత మెరుగైన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. జడ్చర్ల ఏరియా ఆస్పత్రిని 30 పడకల 100 పడకలకు, కోస్గి సివిల్ ఆస్పత్రిని 10 నుంచి 50 పడకలకు, కోయిలకొండ సివిల్ ఆస్పత్రికి 10 నుంచి 30 పడకలకు, బాలానగర్ పీహెచ్ సీని 10 నుంచి 30 పడకలకు పెంచామని తెలిపారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఐసీయూ, డయాలసిస్, ఆధునిక యంత్రాలు, పరికరాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. కేసీఆర్ కిట్ ద్వారా జిల్లాలో 27,593 మంది గర్భిణులను ఆన్ లైన్ లో నమోదు చేశారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 2,077 మందికి కేసీఆర్ కిట్‌లు అందించామన్నారు.

పరిశ్రమల స్థాపనకు చర్యలు

జిల్లాలో పరిశ్రమలను స్థాపించేందుకు టీఎస్-ఐపాస్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు 238 అనుమతులు మంజూరు చేశామని చెప్పారు. జిల్లా నుంచి ఎస్సీఎస్‌పీ కింద 52యూనిట్లకు గాను రూ.189.56 లక్షల నిధులు అందించామని, పరిశ్రమల స్థాపనకు ఎస్సీ కేటగిరీలో 114 మంది లబ్ధిదారులకు రూ.3.60 కోట్లు, ఎస్టీ కేటగిరీ ద్వారా 125మందికి రూ.3.75 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు.

సంక్షేమ శాఖల ద్వారా అభ్యున్నతికి చర్యలు

ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ స్టడీ సర్కిల్ ద్వారా జిల్లాలో 100 మంది ఎస్సీ విద్యార్థులకు గ్రూప్-2 పోటీపరీక్షలకు ఉచిత కోచింగ్ అందజేశామని తెలిపారు. త్వరలో మరో 100 మందికి బ్యాంకింగ్ సెలక్షన్‌కి కోచింగ్ ఇస్తామని పేర్కొన్నారు. భూముల కొనుగోలు పథకం కింద ఎస్సీలకు లబ్ధి చేకూర్చేందుకు ఇప్పటి వరకు 145.15 ఎకరాలను రూ.6. కోట్ల 16లక్షల 61 వేలతో కొనుగోలు చేశామని, ఇంకా 595.25 ఎకరాల భూమి కొనాల్సి ఉందన్నారు. సారా తయారీ, అమ్మకాలను నియంత్రించే చర్యల్లో భాగంగా ఈ ఏడాది 45 మందికి వివిధపథకాల కింద రూ.82. 50 లక్షలతో పునరావాసం కల్పించామన్నారు. బీసీ సంక్షేమశాఖ ద్వారా జిల్లాలో ఐదు మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పామని పేర్కొన్నారు. కులాంతర వివాహ ప్రోత్సాహకాల కింద ప్రతి జంటకు రూ.10వేల ప్రోత్సాహంతో పది జంటలకు రూ.లక్ష మంజూరు చేశామన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ఈయేడాది కొత్తగా ఏడు గురుకులాలు ప్రారంభించామని తెలిపారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌తో పెళ్లిళ్లకు సాయం

కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం కింద జిల్లాలో 3,503 దరఖాస్తులు స్వీకరించారని, ఇందులో ఇప్పటి వరకు 1,296 మందికి ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.

మున్సిపాలిటీల్లో ప్రగతి వీచికలు

మంచినీటి సరఫరాకు గాను మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో అమృత్ పథకం కింద కేంద్రం కేటాయించిన రూ.124.35 కోట్లతో పనులు చేపట్టామని పేర్కొన్నారు. మిషన్ భగీరథ కింద నారాయణపేట మున్సిపాలిటీలో రూ.17.30 కోట్లతో పనులు చేపట్టామని తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో రూ.108 కోట్లతో పట్టణంలో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టామని వెల్లడించారు. స్వచ్ఛ భారత్ -స్వచ్ఛ తెలంగాణలో భాగంగా మహబూబ్‌నగర్‌లో 8,222, నారాయణపేటలో 1,399 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నారని తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో రూ. 81.20 కోట్లతో, జడ్చర్లలో రూ.18కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల పనులు చేపట్టామని తెలిపారు. నారాయణపేటలో గ్రీన్ ఫీల్డ్ స్టేడియం పథకం కింద రూ.2.65 కోట్లతో మినీ స్టేడియం అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా జిల్లాలో రూ.30 లక్షలతో బాలికల క్రీడా అకాడమీలను కేజీబీవీలో స్థాపించేందుకు సెలక్షన్స్ నిర్వహించామని మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధా అమర్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, డీఆర్‌డీఏ వెంకటేశ్వర్లు వివిధ శాఖల జిల్లా అధికారులు సోమిరెడ్డి, సుచరిత, సరోజిని, దుర్గయ్య, హరిశ్చంద్రారెడ్డి, గంగారెడ్డి, విజయకుమార్, విద్యాసాగర్, మహమూద్, జగదీశ్వర్‌రెడ్డి, గోవిందరాజులు, ఆర్డీఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

• నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కందనూలు: పేదప్రజలు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదప్రజలకు అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ఆర్థికసహాయం గురించి ప్రజలకు అన్ని వివరాలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం పేదలకు పెళ్లి ఖర్చుల నిమిత్తం ఆర్థిక తోడ్పాటునందిస్తుందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం తమ బిడ్డల పెళ్లిళ్లకు దరఖాస్తు చేసుకొని, ఈ ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 20 కళ్యాణలక్ష్మి చెక్‌లు, 18షాదీ ముబారక్ చెక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కా రఘునందన్‌రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ శ్రీనివాస సూరి తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

పదర: నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలంలోని మద్దిమడుగు గ్రామంలో మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం వెలుగు చూసింది. సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాగి శ్రీనివాసులు భార్య రజితను గత నెల రోజుల నుంచి మానసికంగా, శారీరకంగా చిత్రహింసలకు గురిచేయడంతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. సోమవారం రాత్రి భార్యభర్తల మధ్య గొడవ జరిగినట్లు, దాంతో సోమవారం అర్ధరాత్రే ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన వివరించారు. శ్రీనివాసులు వేధింపులు, ఆత్మహత్య చేసుకునేందుకు ప్రేరేపించినందుకు గాను సెక్షన్ 498, 306 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అనుమానాస్పదస్థితిలో డ్రైవర్ మృతి

శ్రీరంగాపురం: మండల కేంద్రంలో అనుమాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై ముత్తయ్య వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వడ్డె బొక్కలయ్య కూతురును కర్నూల్ జిల్లా నంది కోట్కూర్ ప్రాంతం కొందెల గ్రామానికి చెందిన వడ్డెరాముకు ఇచ్చి వివాహం చేశారు. అయితే రాము జేసీబీ డ్రైవర్‌గా శ్రీరంగాపురంలో పని చేశాడు. నెల రోజుల క్రితం పని మానుకొని తన సొంత ఊరిగి వెళ్లాడు. సోమవారం వచ్చి మండల కేంద్రలోని ఓ మద్యం దుకాణంలో మద్యం సేవించి అత్తగారి ఇంటికి వెళ్లగా అనారోగ్యానికి గురైయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు పెబ్బేరుకు తరలించారు. పరిస్థితి విషమించడంతో వనపర్తికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

మురుగు కాల్వలో క్రిమిసంహారక మందులు

• ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు



మురుగుకాల్వలో పడేసిన క్రిమిసంహారక మందులు

కందనూలు: జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల మురుగుకాల్వలో క్రిమిసంహారక మందులు గుర్తు తెలియని వ్యక్తులు పడేయడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరమైన మోనోక్రోటోఫాస్, మోనోకెమ్, ఇతర మందులు పడేయడంతో పలువురు స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఈ మందులు కాలం చెల్లినవా లేదా అసలా, నకిలీవా అధికారులు స్పందిస్తే కాని వీటి వివరాలు తెలియవు. ఈ సంఘటనపై అధికారులు స్పందించి పడేసిన వారిపై చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు జిల్లాలో మరోసారి పునరావృతం కావని పలువురు పేర్కొంటున్నారు.

ప్రగతి నివేదికలో అన్నీ తప్పులే

• అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం
• ఎస్సీ, బీసీలకు అందని రుణాలు
• సర్‌చార్జీల పేరుతో రైతులను వేదిస్తే సహించం
• వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వనపర్తిటౌన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డి చదివిన ప్రగతి నివేదికలో చాలా తప్పులు ఉన్నాయని అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని ఏఐసీసీ కార్యదర్శి, వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మహిళాసంఘాలకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని ప్రగతి నివేదికలో దానిని ప్రస్తావించలేదన్నారు. శంషాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఉంది. కానీ శంషాబాద్‌ను జిల్లాగా ప్రస్తావించారని తప్పు పట్టారు. మహిళలకు ఇచ్చే రుణాలపై పావలావడ్డీతో చెల్లిస్తుంటే వాటిని ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా విడుదల చేయలేదన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు అందే డబ్బులు మూడు నెలల నుంచి చెల్లించలేదని కానీ చెల్లించినట్లు ప్రస్తావించారని అన్నారు. కూలీపనులులేక కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. గత మూడు సంవత్సరాల నుంచి జిల్లాలో తీవ్ర కరువు ఉందని కరువుపై ఈ ప్రభుత్వం కేంద్రానికి అంచనా రిపోర్టు పంపనందున కేంద్ర ప్రభుత్వం నుంచి ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదన్నారు. 23 వేల 9 వందల కోట్లకు బదులు 21 వేలకోట్ల 7 వందల కోట్లు మాత్రమే రైతుల ఖాతాలో జమ చేయడానికి విడుదలయ్యాయని గుర్తు చేశారు. రైతు బంధు పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వాల్లో ఈ పథకానికి నిధులు కేటాయించేవారని ఈ ప్రభుత్వంలో నిధులు కేటాయించలేదన్నారు. వ్యవసాయ బోర్లకు సర్‌చార్జీ పేరిట రైతుల ఇళ్ల విద్యుత్ కనెక్షన్లు తొలగించి వేదిస్తున్నారని మండిపడ్డారు. గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది యుద్ద వాతావరణాన్ని సృష్టిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలు ఇంత వరకు లబ్ధిదారులకు ఇవ్వలేదని ఇస్తున్నట్లుగా ప్రగతి నివేదికలో చదివారని తప్పుపట్టారు. గత రెండు సంవత్సరాలుగా బ్యాంకులలో సబ్సిడీ లేదన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ బాలకిష్టయ్య, డీసీసీ నాయకుడు రాగివేణు, కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, కిరణ్‌కుమార్, పెద్దగూడెం సర్పంచు జానకీకొండన్న, శ్యామ్ ఉన్నారు.

సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలి

• మేధావుల ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరయ్య



మాట్లాడుతున్న ప్రొఫెసర్ విశ్వేశ్వరయ్య

కందనూలు: తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని తెలంగాణ మేధావుల ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరయ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ మేధావుల ఫోరం సమావేశాన్ని జాతీయోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ విశ్వేశ్వరయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కోటి ఆశలు, ఆకాంక్షలతో ఏర్పడిన రాష్ట్రం దొరల పాలనలో మగ్గుతుందన్నారు. సామాజిక వర్గాల ప్రజలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు అణిచివేతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడేళ్ల పాలనలో దళిత, గిరిజనులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నా, ప్రభుత్వం పట్టించుకోకుండా అవహేళన చేయడం బాధాకరమన్నారు. దీనికి నేరెళ్ల ఘటననే ఉదాహరణ అన్నారు. మహిళలు సామాజిక న్యాయం కోసం ఎదురుచూస్తున్నారని, రాష్ట్ర క్యాబినెట్‌లో ఒక మహిళా మంత్రి కూడా లేకుండా అధికారాన్ని నిర్వహించడం వల్ల కేసీఆర్ చరిత్రకెక్కాడన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ లోపాలు సవరించకుండా నిధులు దారి మళ్లిస్తున్నారని ఆయన ఆరోపించారు. బీసీ, మైనార్టీ సబ్‌ప్లాన్ చట్టాలను చేయడం లేదన్నారు. పెరిగిన జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజన మైనార్టీ రిజర్వేషన్లు కల్పించడం లేదని పేర్కొన్నారు. మేధావులు కలం, గళం ద్వారా ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీ మాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు కిల్లె గోపాల్, వివిధ సంఘాల మేధావులు వహిద్‌ఖాన్, రామకృష్ణ, ప్రభాకర్, నిజామొద్దీన్, కృష్ణమోహన్, రాంచందర్, కె.జంగయ్య, ఎపి మల్లయ్య, వెంకట్, ఫనార్, శివప్రసాద్, పి.మద్దిలేటి, అబ్దుల్లాఖాన్‌లు పాల్గొన్నారు.

బల్మూర్: ఈ నెల 20 నాగర్‌కర్నూల్ జిల్లా తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక(టీమాస్)ను విజయవంతం చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయం ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు దేశ్యానాయక్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకా స మండల అధ్యక్షుడు లాల్ అహ్మద్ మహేందర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, చంద్రయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు శ్రావణ్, సీఐటీయూ నాయకులు ఉస్సేన్, శ్రీను, రాజు, మధు పాల్గొన్నారు.

సకాలంలో కేఎల్ఐ కాల్వ పనులు పూర్తి చేస్తాం

• ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



కేఎల్ఐ పనులను పరిశీలించడానికి వెళ్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కల్వకుర్తిఅర్బన్: సకాలంలో కేఎల్ఐ కాల్వల పనులను పూర్తి చేసి సెప్టెంబర్ చివరి నాటికి కల్వకుర్తికి సాగునీరు అందిస్తామని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కృష్ణానదీ జలాలు పారితే కల్వకుర్తికి సాగునీరు రానున్నాయని ఆయన పేర్కొన్నారు. అవాంఛ వద్ద దుందుభీ నదీపై బ్రిడ్జి నిర్మాణం పూర్తైందని కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ప్రధాన కాల్వలో అక్కడకక్కడ రాకులు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కేఎల్ఐ కాల్వ పనులను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. అసంపూర్తి కాల్వ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని సంబంధించి ఇంజనీయర్లను, కాంట్రాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం అవసరమైన నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. కేఎల్ఐకి రూ.9999కోట్లు బడ్జెట్‌లో కేటాయించగా పనులు జరుగుతున్నాయన్నారు. మంత్రులు హరీష్‌రావు, జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డిలతో పాటు తాము కేఎల్ఐ పనులను పలుమార్లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని పెంచామని, దీంతో అవాంచ వద్ద దుందుభీ నదీపై అక్విడెక్ట్ నిర్మాణం పూర్తైందన్నారు. కల్వకుర్తి ప్రాంతానికి సాగునీరు అందించి ఇచ్చిన మాట నిలుపుకుంటామని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతిపక్షాలు పనికట్టుకొని కేఎల్ఐ విషయంలో విమర్శలు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వెంట వైస్ ఎంపీపీ గిరి పర్వతాలుగౌడ్, కేఎల్ఐ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్, డీసీఎం ఢీ ఇద్దరికి గాయాలు

బిజినేపల్లి: మండలంలోని లూర్ధునగర్ సమీపంలో ట్రాక్టరును వెనుకభాగంలో డీసీఎం వ్యాన్ ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. కోళ్ల దాణాతో మహబూబ్‌నగర్ నుంచి బిజినేపల్లికి వస్తున్న డీసీఎం వ్యాన్ మంగళవారం తెల్లవారుజామున లూర్ధునగర్ సమీపంలో ట్రాక్టరును ఢీకొట్టింది. ట్రాక్టరులో ప్రయాణిస్తున్న రాములు, యాదయ్యలు స్వల్పంగా గాయపడ్డారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

పెబ్బేరు: మండల కేంద్రానికి చెందిన ప్రవీణ్‌కుమార్(48) అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్థుల వివరాల ప్రకారం ప్రస్తుతం ఆయన జడ్చర్లలో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. ఆయన మృతదేహానికి స్థానిక ప్రజాప్రతినిధులు నివాళులు అర్పించారు. సాయంత్రం పెబ్బేరులో అంత్యక్రియలు నిర్వహించారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జెండాను ఎగురవేసిన అధికారులు
- దేశభక్తుల వేషధారణలో చిన్నారులు
- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గండీడ్, హన్వాడ, మహబూబ్‌నగర్ రూరల్ మండలాల్లో వాడవాడల అధికారులు, ప్రజాప్రతినిధులు జెండాను ఎగురవేశారు. దేశభక్తుల వేషధారణలో విద్యార్థులు వీధుల్లో తిరుగుతూ ప్రభాతభేరి నిర్వహించారు.



మహ్మదాబాద్ పోలీస్‌స్టేషనX పై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్సై సత్యనారాయణ



అలరించిన ఏటీఆర్ పాఠశాల విద్యార్థుల విన్యాసాలు



దేశభక్తుల చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

గండీడ్: మండలంలో మువ్వన్నెల త్రివర్ణ పతాకం ప్రతివాడలో రెపరెపలాడింది. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మారుమూల గిరిజన తండాలలో సైతం జాతీయ పండుగను జరుపుకున్నారు. గ్రామాల్లోని ప్రతి పాఠశాలలోని విద్యార్థులు గ్రామాల వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ పలు నినాదాలతో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, యువజన సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ రాంకోటి, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీడీఓ శాంతిరంగ్య, ఎంఈఓ కార్యాలయంపై ఎంఈఓ వెంకటయ్య, ఐకేపీ కార్యాలయంపై మేనేజర్ శమంత, పోలీస్‌స్టేషనX పై ఎస్సై సత్యనారాయణ, ఉన్నత పాఠశాలలపై హెచX ఎంలు నర్సింహులుగౌడ్, టి. ఆంజిలయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, మీసేవ కార్యాలయంపై మార్కెట్ వైస్ ఛైర్మెనX రాంచంద్రారెడ్డి, డీసీసీబీ బ్యాంకుపై మేనేజర్ తిరుపతయ్య, మహ్మదాబాద్ పెట్రోల్‌బంక్‌పై వైస్ ఎంపీపీ జి.రాధారెడ్డిలతో పాటు ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాలపై సర్పంచులు యాదయ్య, గోపాల్, వెంకటయ్యగౌడ్, సునితాలక్ష్మణ్, పాల్గుణనాయక్, తిరుపతమ్మలతో పాటు తదితరులు ఎగురవేశారు.

● ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని ఏటీఆర్ ఉన్నతపాఠశాల విద్యార్థులు వివిధ దేశనాయకుల వేషధారణతో పలువురు విద్యార్థులు విన్యాసాలను నిర్వహించారు. నృత్యలు పలువురిని ఆకట్టుకున్నారు.

హన్వాడ : మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలో త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఉదయం విద్యార్థులు ప్రభాతభేరి నిర్వహించారు. పోలీస్‌స్టేషనX పై ఎస్సై, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీపీ విజయలక్ష్మి, బ్యాంకు, పోస్టాఫీసు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, వ్యవసాయ, ఎంఈఓ కార్యాలయాలపై అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యువజన సంఘాలు, అంగనX వాడి కేంద్రాలతో పాటు పలు కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నారాయణమ్మ, ఎంపీడీఓ నటరాజ్, ఛైర్మనX యాదయ్య, కొండ బాలయ్య, కొండ లక్ష్మయ్య, ఆంజనేయులు, రాధ, జ్యోతి, శ్రీనుతో పాటు పలువురు పాల్గొన్నారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు బహుమతులు కూడా అందజేశారు.



ఎంపీడీఓ కార్యాలయంపై జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ శాంతిరంగ్య



హన్వాడలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మహబూబ్‌నగర్ రూరల్ : మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతమాత, గాంధీజి, అంబేద్కర్ చిత్రపటాలతో పాటు పలువురు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. దేశ నాయకులు స్వాతంత్ర్యం కోసం పాటుపడిన కష్టాలను నెమరువేస్తూ నినాదాలు చేశారు. యువకులు పలుచోట్ల త్రివర్ణ పతాకంతో బైక్‌ర్యాలీలు తీశారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

మండలంలో ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీపీ సావిత్రి స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మనX బండారి భాస్కర్, జెడ్పీ సీఈఓ కొమరయ్య, ఎంపీడీఓ మొగులప్ప, వైస్ ఎంపీపీ సరస్వతమ్మ, ఎంపీటీసీ లక్ష్మణ్, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

రూరల్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శంకర్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.రాజేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గండీడ్‌లో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ రాంకోటి

శ్రీకాంతచారి..అమరుడు

గండీడ్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఆత్మ బలిదానం చేసుకున్న అమరుడు శ్రీకాంత చారి సేవలు మరువలేనివని మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కమ్మరి శేఖర్, కార్యదర్శి కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో శ్రీకాంతచారి 31వ జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మొట్టమొదట ప్రాణత్యాగం చేసిన వ్యక్తి శ్రీకాంతచారినన్నారు. ఆయన త్యాగ ఫలంగా తెలంగాణ ఏర్పాటు అయ్యిందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాంచంద్రారెడ్డి, జనార్దనX గౌడ్, కృష్ణాగౌడ్, శ్రీధర్, కేశవులు, వెంకటయ్య, శేఖర్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు

నేటి నుంచి తపాలా ఉద్యోగుల సమ్మె

గండీడ్: గ్రామీణ తపాల ఉద్యోగులు బుధవారం నుంచి సమ్మె చేపడుతున్నట్లు మండల తపాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. సమ్మెలో మండలంలోని గ్రామీణ తపాల ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ట్రీ గార్డులను అందించడం

అభినందనీయం

గండీడ్: మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో హరితహారంలో నాటిన మొక్కలకు ట్రీ గార్డులను ఎస్సై సత్యనారాయణ అందించడం అభినందనీయమని సర్పంచX టి.యాదయ్య, ఎంపీటీసీలు రాధికవేణు, అక్బర్, పాఠశాల ఛైర్మెనX జి.రాజేశ్వర్ అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మహ్మదాబాద్ ఎస్సై సత్యనారాయణను శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఇనX చార్జి హెచX ఎం అంజిలయ్యగౌడ్, ఉపాధ్యాయులు వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

రాజస్థానX గొర్రెలపై మంత్రి ఆరా

- పలు సూచనలు, సలహాలు ఇచ్చిన లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్: రాజస్థానX గొర్రెల పరిస్థితి, అక్కడికి ఎవరు వెళ్లారనే విషయాన్ని మంగళవారం పరేడ్ గ్రౌండ్‌లో పశుసంవర్ధకశాఖ అధికారులతో మంత్రి లక్ష్మారెడ్డి ఆరా తీశారు. రాజస్థానX కు వెళ్ళిన పశుసంవర్ధకశాఖ అధికారులు రషీద్, సదాశివానందం, సంఘం ఛైర్మనX శాంతన్నయాదవ్‌తో అక్కడి గొర్రెల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాజస్థానX వెళ్లిన బృందం గొర్రెల లభ్యమయ్యే ప్రాంతాల సంఖ్య, అవి తినే ఆహారం, ధరలు వంటి విషయాలు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గొర్రెల రవాణాకు ప్రత్యేక వాహనాలను సిద్ధం చేస్తే ప్రయత్నాలు జరపాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు సూచించారు. గొర్రెల సరఫరా చేసే వాహనంలో, గొర్రెలకు కావల్సిన మేత, నీరు, ఇతర వసతులు కల్పించాలన్నారు. రాజస్థానX లో గొర్రె తక్కువ ధరలకు లభిస్తాయని రవాణా ఖర్చులు ఎక్కువైనా ప్రభుత్వం ఇచ్చే నిధులు గొర్రెలకు రవాణాకు సరిపోతాయని ఆలోచించి సీనియర్ యాదవులను అక్కడికి పంపించామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మంత్రి వివరించారు. కావల్సిన ఏర్పాట్లకు ఇప్పటికే వనపర్తి నుంచి కాంట్రాక్టర్లు వస్తున్నారని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మనX భాస్కర్, జేడీ దుర్గయ్య, అధికారులు వెంకటయ్య, శివానందస్వామి, రషీద్ పాల్గొన్నారు.

గండీడ్ మండల అధికారుల నంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169


జడ్చర్ల వ్యవసాయశాఖ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఏఓ నిషాంత్

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

జడ్చర్ల : 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం జడ్చర్ల నియోజకవర్గంలో ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా బాదేపల్లి పట్టణంలోని గాంధీచౌరస్తా వద్ద మొదటగా జాతీయపతాకాన్ని నగరపంచాయతీ కమిషనర్ సునీత ఎగురవేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీశంకర్‌నాయక్, టీఎన్జీఓ భవనం వద్ద అధ్యక్షుడు నాగరాజుగౌడ్, బాదేపల్లి కమ్యూనిటీ ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ డాక్టర్ భాస్కర్‌నాయక్, బాదేపల్లి మార్కెట్‌యార్డులో చైర్‌పర్సన్ శోభాగోవర్ధన్


బాదేపల్లి బాలుర జడ్పీహెచ్‌ఎస్‌లో ఎన్‌సీసీ విద్యార్థులతో గౌరవవందన స్వీకారం అందుకుంటున్న ఎంపీపీ, తహసీల్దార్‌లు

రెడ్డి, లయన్స్‌క్లబ్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు అమరవాదివిశ్వనాథం, మండల వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏఓ నిషాంత్‌తో పాటు, కళాశాలలు, పాఠశాలల్లో ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. అలాగే, పట్టణంలోని పలుకూడళ్లతో పాటు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఎన్‌సీసీ విద్యార్థులతో గౌరవవందన స్వీకారం : బాదేపల్లి బాలుర జడ్పీహెచ్‌ఎస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఎంపీపీ లక్ష్మీశంకర్‌నాయక్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, హెచ్‌ఎం వివేకానంద, ఎన్‌సీసీ అధికారి రఘులు ఎన్‌సీసీ విద్యార్థులతో గౌరవవందన స్వీకారం అందుకున్నారు.

మిడ్జిల్‌లో: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ జ్యోతిఅల్వాల్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ దీపాగోపాల్‌రెడ్డి, సింగిల్ విండో కార్యాలయం ముందు చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ పాండునాయక్, పోలీస్‌స్టేషన్ ముందు ఎస్సై ఆవుల సైదులు, వ్యవసాయశాఖ కార్యాలయం ముందు ఏఓ కృష్ణకిషోర్, ఎమ్మార్సీ ముందు ఎంఈవో పద్మ, బీజేపీ కార్యాలయం ముందు ఆ పార్టీ మండల అధ్యక్షుడు జహంగీర్‌తో పాటు, ఆయా శాఖల కార్యాలయాల ముందు అధికారులు, యువజన సంఘాల నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్ర


నవాబ్‌పేటలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న మండల నాయకులు, అధికారులు

మాల్లో జడ్పీటీసీ హైమావతిబాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్, టీఆర్ఎస్, బీజేపీ మండల అధ్యక్షులు గిరినాయక్, జహంగీర్, ఉప సర్పంచ్ తిరుపతి, ఎంపీడీవో కుమారస్వామి, అధికారులు తిరుపతయ్య, రమేష్ కుమార్, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో: స్థానిక పంచాయతీ వద్ద సర్పంచు వీరప్ప, పోలీస్‌స్టేషన్ లో ఎస్సై ప్రవీణ్‌కుమార్, మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ నర్సింహ్మాచారి, సింగిల్‌విండో కార్యాలయం వద్ద చైర్మన్ రాంప్రసాద్, టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంగ్లరవి, టీడీపీ అధ్యక్షుడు అంజయ్య, పీహెచ్ సీ వద్ద డాక్టర్ విజయలక్ష్మి, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్‌లు జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో: ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో గల గాంధీ విగ్రహానికి జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఇతర నాయకులు, అధికారులు పూలమాలలు వేసి దేశం కోసం గాంధీ చేసిన సేవలను కొనియాడారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ రాంబాయి, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీపీ భాగ్యమ్మ, పోలీస్‌స్టేషన్ పై ఎస్సై నిరంజన్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంపై ఏఓ ప్రశాంత్ రెడ్డి, టీపీసీఎస్‌పై చైర్మన్ జైనాథ్‌రెడ్డి, గ్రంథాలయంపై చైర్మన్ గాండ్ల ప్రభాకర్, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఆది రమణారెడ్డి, టీఆర్ఎస్, టీడీపీ, బీజేపీ నాయకులు తమతమ కార్యాలయాలపై జాతీయ జెండాలను ఎగురవేశారు. బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రమాదేవి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుధారాణి, గిరిజన గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, గిరిజన గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ నరేందర్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే బాలానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంపై సర్పంచు శాంతిదాస్‌రాంనాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నర్సింగ్‌రావు, పీఎస్‌లో ఎస్సై మల్లారెడ్డి, పీహెచ్ సీలో డాక్టర్ జావీద్, జడ్పీహెచ్ ఎస్‌లో హెచ్ ఎం మాణిక్యప్రభు, కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచు లక్ష్మమ్మ, ఉపసర్పంచు రామకృష్ణ, మాజీ ఎంపీపీ నర్సింహులు, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ నరేందర్‌తో పాటు, ఆయా పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పాఠశాలల్లో హెచ్ ఎంలు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, బీజేపీ, టీఆర్ఎస్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


బాలానగర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీ, తదితరులు


రాజాపూర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతరులు


మిడ్జిల్‌లో తహసీల్దార్ కార్యాలయం ముందు జెండాను ఎగురవేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం అందించాలి

- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి
- జడ్చర్లలో నాయీబ్రాహ్మణ, రజక సంఘం కమ్యూనిటీ భవనాల ప్రారంభం


జడ్చర్లలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల: జరుగుతున్న అభివృద్ధిని గుర్తించే స్వభావం ప్రజల్లో రావాలని, అలాగే పనిచేస్తున్న నాయకుడికి ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక పంచాయతీలోని జౌకీనగర్‌లో నాయీబ్రాహ్మణ, రజక సంఘం కమ్యూనిటీ భవనాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు నారాయణ, నడిమింటిశ్రీనివాసులు, జడ్చర్ల సర్పంచ్ బుక్కవెంకటేశ్, ఉపసర్పంచ్ డి.శ్రీనివాస్, గోవర్దన్‌రెడ్డి, దోరేపల్లిరవీందర్, కోడ్గల్‌యాదయ్య, ఇమ్ము, ప్రీతమ్, యాదయ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాట్‌కు ఎంపికైన విద్యార్థికి సన్మానం : క్రికెట్ అకాడమీ ఆఫ్ తెలంగాణ దత్తత తీసుకున్న విద్యార్థి మోజీన్‌కు మంత్రి లక్ష్మారెడ్డి శాలువాకప్పి, పూలమాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో ధానీష్, ఆయూబ్, హసీబ్, హఫీజ్ తదితరులున్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అందించారు. జడ్చర్లకు చెందిన రాంరెడ్డికి రూ.70వేలు, ఊర్కొండ మండలానికి చెందిన వ్యక్తితో పాటు, ఉదండాపూర్ గ్రామానికి చెందిన మహిళలకు రూ.17వేల చెక్కును మంత్రి అందించారు.

ఘనంగా శ్రీకాంతచారి జయంతి

జడ్చర్ల: తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి 29వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని తెలంగాణ ధర్నాచౌక్ వద్ద ఉన్న శ్రీకాంతచారి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీశంకర్‌నాయక్, బాదేపల్లి మార్కెట్ చైర్‌పర్సన్ శోభాగోవర్దన్‌రెడ్డి, నాయకులు గోవర్దన్‌రెడ్డి, కోడ్గల్‌యాదయ్య, శ్రీశైలంయాదవ్, కొంగళిజంగయ్య, హఫీజ్, శంకర్‌నాయక్, ఇమ్ము, రాములు, వడ్లశేఖర్, సంతోషచారి, మురళీ, కృష్ణచారి, శ్రీశైలంచారి, సతీష్‌చారి, రవీంద్రాచారి, యాదయ్య, మల్లేష్ తదితరులున్నారు.

నవాబ్‌పేటలో : మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతచారి 31వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ నర్సింహ్మాచారి మాట్లాడారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వెంకటయ్యాచారి, ప్రధాన కార్యదర్శి పాండురంగచారి, ఉపాధ్యక్షుడు భోజయ్యాచారి, కోశాధికారి శ్రీనివాసచారి, ఈశ్వరయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు


ఆంజనేయులు

మిడ్జిల్: మండలంలోని కొత్తూర్ గ్రామానికి చెందిన ఎం.ఆంజనేయులు సోమవారం రాత్రి అదృశ్యమైనట్లు ఎస్సై ఆవుల సైదులు తెలిపారు. సోమవారం రాత్రి పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పిన ఆంజనేయులు ఇంటి నుండి వెళ్లి తిరిగిరాలేదని తెలిపారు. పొలం వద్ద, బంధువుల ఇళ్ల వద్ద వెతికిన ఫలితం లేకపోవడంతో తమకు ఆంజనేయులు భార్య పద్మ మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సైదులు వివరించారు.

ఇసుక టిప్పర్ల పట్టివేత

మిడ్జిల్: మండలంలోని దుందుభివాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకొని మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల సైదులు తెలిపారు. సోమవారం రాత్రి తమకందిన సమాచారం మేరకు టిప్పర్లను పట్టుకొని స్టేషన్‌కు తరలించామని చెప్పారు.

ఘనంగా పోచమ్మదేవత బోనాలు

జడ్చర్ల: బాదేపల్లి పట్టణంలోని పాతబజారులోని పోచమ్మ దేవాలయంలో మంగళవారం అమ్మవారి బోనాలను ఘనంగా నిర్వహించారు. మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి వెండికిరీటాన్ని తొడిగారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుమారస్వామి, నర్సిములు, దేవా, మురళీ, జంగయ్య, శంకర్, రాములు, చంద్రమౌళితో పాటు, భజరంగ్‌యూత్, రామభక్త భజనమండలి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నిమ్మబావిగడ్డ ప్రాంతంలోని పోచమ్మదేవాలయంలో మంత్రి లక్ష్మారెడ్డి దంపతులతో పాటు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శోభాగోవర్దన్‌రెడ్డిలు అమ్మవారికి పూజలు చేశారు.

రాజాపూర్: మండలంలోని తిరుమలాపూర్ గ్రామపంచాయతీలో మంగళవారం పోచమ్మ బోనాల పండుగను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. బోనమెత్తిన మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.ప్రభాకర్‌రెడ్డి, సర్పంచు రామకృష్ణగౌడ్, నాయకులు, గ్రామస్థులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో : మండల కేంద్రంలో ఈదమ్మ బోనాల సందర్భంగా జడ్పీటీసీ హైమావతిబాల్‌రెడ్డి, సర్పంచ్ జ్యోతిఅల్వాల్‌రెడ్డి, ఎంపీటీసీ సరోజలు గ్రామ మహిళలతో కలిసి బోనాలతో ఆలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లురవి ఈదమ్మను దర్శించుకున్నారు. వేడుకల్లో వైస్ ఎంపీపీ సుదర్శన్, ఉప సర్పంచ్ తిరుపతి, నాయకులు అల్వాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సంపత్‌కుమార్, రాజేశ్వర్, గౌస్, ఆచారి, శేఖర్, కృష్ణ, బంగారు, గోపాల్, రమేష్, సాయిలు, శ్రీను, రాముగౌడ్, వెంకట్‌రెడ్డి, కుమార్ తదితరులున్నారు.


బాదేపల్లి పోచమ్మదేవాలయంలో అమ్మవారికి వెండి కిరీటాన్ని తొడుగుతున్న మంత్రి లక్ష్మారెడ్డి దంపతులు

ఆంధ్రజ్యోతి

6

దేవరకద్ర

మహబూబ్‌నగర్, బుధవారం 16 ఆగస్టు 2017

దేవరకద్ర । భూత్పూర్ । చిన్నచింతకుంట । అడ్డాకుల । మూసాపేట

మువ్వన్నెల రెపరెపలు

సరిగ్గా ఏడు దశాబ్దాల క్రితం ఆంగ్లేయుల బానిస సంకెళ్ల నుంచి భరతమాతకు విముక్తి కల్పించడం కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను గుర్తు చేస్తూ... ప్రతి భారతీయుడు సగర్వంగా మువ్వన్నెల పతాకానికి శిరస్సు ఎత్తి వందనం చేసిన గొప్ప సందర్భం మంగళవారం వాడ వాడలా కన్పించింది.

దేవరకద్ర: 71వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాల్లో జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎంపీపీ ఈవీ గోపాల్ జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ చెన్నకిష్టన్న, మార్కెట్ చైర్మెX జట్టి నర్సింహారెడ్డి, ఈఓ సుదర్శX , ఈఓపీఆర్‌డి శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంటలో...

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఆవరణలో అంగX వాడీ కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు స్వతంత్ర్య భారత్X కీ జై, భారత్X మాతాకీ జై నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ క్రాంతి, వైస్ ఎంపీపీ సులోచనమ్మ, జడ్పీటీసీ లక్ష్మి, తహసీల్దార్ కిషX , ఏఓ రామకృష్ణ, స్థానిక సర్పంచX మానస, ఎంపీటీసీ నంబిరాజు, కో ఆప్షX జహంగీర్, నాయకులు దశరథ్, రమేష్, కొండన్న, జీజీ పౌలు, శ్రీనివాసులుపాల్గొన్నారు.

భూత్పూర్‌లో...

స్వాతంత్ర్య వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. భూత్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచు శోభారత్నం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సంబంధిత అధికారులు పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీపీ సుకన్య, తహసిల్దార్ కార్యాలయంపై తహసిల్దార్ జ్యోతి జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చంద్రమౌళి, వైస్ ఎంపీపీ శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, బస్వరాజ్‌గౌడ్, నర్సింహారెడ్డి, బిక్యానాయక్, ఎంపీడీఓ గోపాల్, నర్సింహులు, హెచ్X ఎం వనజ, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ముసాపేటలో..

స్వాతంత్ర్య దినోత్సవం వేళ ఊర్లన్ని మంగళవారం మువ్వన్నెల జెండాలతో మురిసిపోయాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో విద్యార్థులు జాతీయ పతాకాలను చేతబూని డ్రమ్స్ వాయిస్తూ ర్యాలీలు నిర్వహించారు. నిజాలపూర్ గ్రామంలో స్థానిక యువకులు పొడువైన జాతీయ పతాకాన్ని గ్రామ వీధుల గుండా ప్రదర్శించి జాతీయభావాన్ని చాటుకున్నారు. మరోవైపు మండల కేంద్రంలో తహసిల్దార్ రాజేందర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి రాజేందర్, ఎస్సై నరెందర్ తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకావిష్కరణ చేశారు. ముసాపేట గ్రామపంచాయతీ వద్ద సర్పంచు భాస్కర్‌గౌడ్, నిజాలపూర్‌లో ఇంద్రయ్యసాగర్, జానంపేటలో చెన్నమ్మ, వేములలోదాసరివాణి, పొల్కంపల్లిలో రేఖమ్మ, గాజులపేటలో సరస్వతమ్మ, తుంకిణిపూర్ లక్ష్మమ్మ జెండా ఎగురవేశారు.

అడ్డాకులలో...

మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మిన్నంటాయి. ఊరూ వాడ ఏకమై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామాల్లో ఎటు చూసినా మువ్వన్నెలు రెపరెపలాడుతూ కనువిందు చేశాయి. మండల కేంద్రంలో ఎంపీపీ బగ్గి కమలమ్మ, తహసిల్దార్ కళ్యాణి, సింగిల్‌విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, వైద్యాధికారిణి ఝాన్సీరాణి, పశువైద్యాధికారి రాజేష్‌కన్నా జాతీయ పతాకాన్ని తమ కార్యాలయాల వద్ద ఎగురవేశారు. కాటవరం స్వచ్ఛ పాఠశాలతో పాటు వివిధ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరిగాయి. సర్పంచులు రఘు, నర్సమ్మ, రంగారెడ్డి, కల్పన, నాగిరెడ్డి, సత్యమ్మ, హన్మంతునాయక్ జెండావిష్కరణ చేశారు. మరో వైపు వివిధ పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రామX గౌడ్, ఎంపీడీఓ నర్సింగారావు పాల్గొన్నారు.



దేవరకద్రలో జెండావందనం చేస్తున్న ఎస్సై, ప్రజాప్రతినిధులు



సీసీకుంట తహసీల్దార్ కార్యాలయంలో పతాకావిష్కరణ



భూత్పూర్‌లో వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



అడ్డాకులలో జెండా వందనం

'వ్యవసాయశాఖలో వీఆర్‌ఏ, వీఆర్‌వోలను విలీనం చేయొద్దు'

భూత్పూర్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వీఆర్‌ఏ, వీఆర్‌ఓలను వ్యవసాయశాఖకు అనుసంధానం చేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వీఆర్‌ఓల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.డి.అజీమొద్దిX ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గ్రామీణ రెవెన్యూశాఖను, వ్యవసాయశాఖలో విలీనం చేయడం వల్ల పరిపాలన విధానం దెబ్బతింటుందని, ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతాయని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వీఆర్‌ఓ సంఘం మండల అధ్యక్షుడు హన్మంతు, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ

అడ్డాకుల: మండలానికి చెందిన ఇద్దరు రైతులకు వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడి స్ప్రింక్లర్లు మంజూరయ్యాయి. అడ్డాకులకు చెందిన నారాయణరెడ్డి, తిమ్మాయపల్లి తండాకు చెందిన హన్మంతునాయక్‌కు 60 శాతం సబ్సిడీతో మంజూరైన స్ప్రింక్లర్లను మంగళవారం జిల్లా కేంద్రంలో అందజేశారు. ఇరువురు రైతులు మంత్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ చైర్మెX బండారి భాస్కర్ చేతులమీదుగా సంబంధిత చెక్కులను అందుకున్నారు.

యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక

అమిస్తాపూర్, (భూత్పూర్): మండలంలోని అమిస్తాపూర్ గ్రామంలో నవ చైతన్య యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా ఎల్.నర్సింహులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎల్.కుమార్, కార్యదర్శిగా రామకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా బి.శేఖర్, క్రీడా కార్యదర్శిగా జి.అనిల్‌కుమార్, సలహాదారులుగా జి.శాంతయ్య, ఎల్. వాగేందర్, ఆర్.శివకుమార్, ఎల్.రవికుమార్, జి.నర్సింహులు, జి.బాలయ్య, వీరితో పాటు మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

'వేతనాలు చెల్లించాలి'

మదనాపురం: ప్రభుత్వం ఆశా వర్కర్లకు పెంచిన వేతనాలను వెంటనే అమలు పరచాలని సీఐటీయూ జిల్లా నాయకుడు బొబ్బిలి నిక్సX అన్నారు. ఆశా వర్కర్లకు రూ. 6వేల వేతనం ప్రకటించిన కేసీఆర్ నేటికి అమలు పరచకపోవడం విడ్డూరమన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

చిన్నచింతకుంట: మండల కేంద్రంలోని జడ్పీహెచ్X ఎస్ పాఠశాలలో పని చేస్తు పదవి విరమణ పొందిన పీఈటీ ప్రభాకర్ మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రూ.12వేల విలువతోకూడిన మైక్‌సెట్‌ను పాఠశాలకు బహూకరిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని నవిత, త్రిపుల్‌ఐటీకి ఎంపిక కావడంతో రూ.1116 ఆర్థిక సహాయం అందించారు.

నోట్ పుస్తకాల పంపిణీ

దేవరకద్ర: మండల కేంద్రంలోని గూరకొండ ప్రభుత్వ పాఠశాలలో జంగం విశ్వనాథం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్X యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, అంజX కుమార్ ఉన్నారు.

ఆంజనేయాలయంలో ఘనంగా కృష్ణాష్టమి

చిన్నచింతకుంట/అడ్డాకుల: మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పాటలతో భజనలు నిర్వహించారు. అడ్డాకుల అసెంబ్లీ కాలనీలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

విద్యార్థులకు టై, బెల్టులు వితరణ

భూత్పూర్: పోతులమడుగులో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాంట్రాక్టర్ సాయిలు టై, బెల్టులను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్X ఎం. విజయలక్ష్మి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, ఎంపీటీసీ రమేష్‌చందర్, ఉపాధ్యాయులు జలజా వసంత లక్ష్మి, గీతా పాల్గొన్నారు

జాతీయ జెండాకు అవమానం జరిగిందని నిరసన

భూత్పూర్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం తహసీల్దార్ కార్యాలయంపై జాతీయ జెండాను తహసిల్దార్ జ్యోతి ఎగురవేస్తుండగా జెండా క్రిందకు పడిపోయే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, జాతీయ పతాకానికి అవమానం జరిగిందని బీజేపీ సీనియర్ నాయకుడు సత్తయ్యగౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బిక్యానాయక్, తదితరులు తహసీల్దార్ కార్యాలయం వద్ద క్రింద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ ఇందుకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బోరింగ్ నర్సింహులు, రాములరాథోడ్, గోవర్దX గౌడ్, అబ్బుబాకర్, తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పాఠశాల విద్యార్థులకు బహుమతుల ప్రదానం

భూత్పూర్: కొత్తమొల్గర గ్రామంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కొరమాండల్ కంపెనీ జిల్లా మేనేజర్ ఆధ్వర్యంలో గ్రామంలోని జిల్లా పరిషత్X ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్X ఎం బాలవర్దX , గ్రామస్థులు సూర్యనారాయణ, గూటం శ్రీను, మురళి, వెంకట్‌రెడ్డి, ప్రతాప్, బాలకిష్టయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న అధికారులు

సినిమా గైడ్



రాఘవేంద్ర : నక్షత్రం

కూరగాయల ధరలు



రూపాయల్లో..

పచ్చిమిర్చి	80	కాకరకాయ	40
టమాట	60	చౌవులకాయ	30
వంకాయ	60	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.


మిథునరాశి: (మే21-జూన్21): విద్యాసంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.


సింహరాశి:(జూలై24-ఆగస్టు23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.


కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జాతీయ జెండావిష్కరణలో అపశ్రుతి


వేములలో జాతీయ పతాకాన్ని సరిచేస్తున్న దృశ్యం

మూసాపేట / అడ్డాకుల : మహబూబ్‌నగర్ జిల్లాలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జెండా విష్కరణ చేసే విషయంలో అక్కడక్కడా అపశ్రుతులు చోటు చేసుకున్నాయి. మూసాపేట మండలం వేముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం జాతీయ పతాకాన్ని ప్రధానోపాధ్యాయుడు ఎగురవేస్తుండగా మధ్యలోనే దానికి ఉన్న దారం తెగి కిందపడింది. దీంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు. వెంటనే తేరుకున్న ఉపాధ్యాయులు జెండా కట్టెను తీసి రెండవ సారి పతాకాన్ని సరిచేసి ఎగురవేశారు. మరోవైపు అడ్డాకుల మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకం ఎగురక ముందే స్థానిక పోలీసులు గౌరవ వందనం సమర్పించడంతో ఆహుతులంతా అవాక్కయ్యారు. ఈ రెండు ఘటనలపట్ల పలువురు నిట్టూర్చారు.


నవాబ్‌పేట తహసీల్దార్ కార్యాలయంపై జారిపోయిన జాతీయ జెండా

జారిన జాతీయజెండా

నవాబ్‌పేట : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేస్తుండగా కార్యాలయం గది గోడ తట్టుకొని అక్కడే జారిపోయింది. ఇది గుర్తించిన తహసీల్దార్ వెంటనే జాతీయ జెండాను పైకి ఎగురవేశారు. జాతీయ జెండా జారి పోవడం పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు.

అంగన్‌వాడీలో తిరగబడిన జెండా

కొత్తకోట: వనపర్తి జిల్లా కొత్తకోట మండలం నాటెల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో ఎగురవేసిన జాతీయ జెండా తిరగబడింది. 71వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా అంగన్‌వాడీటీచర్ విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. పక్కనే ఉన్న యువకులు జెండా తిరగబడిన విషయాన్ని గమనించారు. వెంటనే జెండాను కిందకు దింపి మళ్లీ సరిచేసి ఎగురవేయించారు.


న్యాటెల్లి అంగన్‌వాడీలో తిరగబడిన జాతీయ జెండా

'సాగు నీటి కోసం రెండుదశల ఉద్యమం చేద్దాం'

పాలమూరు :నీళ్లు, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం రెండు దశల ఉద్యమం చేద్దామని టీ జేఏసీ చైర్మన్ జి.రాజేందర్‌రెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఎం.రాఘవాచారిలు మంగళవారం ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలమంతా ఒకే గొంతుగా నినదిద్దామని పేర్కొన్నారు. ప్రతిపక్షపార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు రూపొందించిన రెండుదశల ఉద్యమ కార్యాచరణను జయప్రదం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లాకు కృష్ణానది జలాలందించే విషయంలో, నిర్వాసితులకు భూమి, ఇల్లు, ఉద్యోగం ఇవ్వటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో లేకపోవటం చాలా అన్యాయమన్నారు. 14న జిల్లా కేంద్రంలోని నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఉద్యమ కార్యాచరణను రూపొందించుకున్నట్లు తెలిపారు. 19నుంచి 27వరకు 14నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఎక్కడివారక్కడ ఉద్యమాన్ని నిర్వహించటం, రౌండ్‌టేబుల్ సమావేశం, ప్రెస్‌మీట్స్ జరపాలన్నారు. 28న పెద్దఎత్తున అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఉదయం 10నుంచి సాయంత్రం 4వరకు ధర్నా నిర్వహించి తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలని పేర్కొన్నారు.

'స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న దేశాన్ని తయారు చేయాలి'

పాలమూరు యూనివర్సిటీ :ఎందరో మహానుభావులు, స్వాతంత్ర్య సమరయోధులు పోరాడి స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టారని అందుకే మనం స్వేచ్ఛగా బతుకుతున్నామని వారు కలలుగన్న దేశాన్ని అందరం కలిసి కట్టుగా తయారు చేయాలని పీయూ వీసీ రాజారత్నం అన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వచ్చిన అవకాశాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఎలాంటి వసతుల్లేని ఆ కాలంలో గొప్ప మేధావులు తయారయ్యారని, ఇప్పుడు అన్ని వసతులున్నా విద్యార్థులు రాణించలేకపోతున్నారని అన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి అందరు కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఐ.పాండురంగారెడ్డి, యూజీ డైరెక్టర్ పిండి పవన్ కుమార్, పీయూ ప్రత్యేక అధికారి మధుసూదన్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

డీకే అరుణపై చిట్టెం ఆగ్రహం

- గద్వాల వాళ్లు వెళ్లి పోవాలంటూ హుకుం
- దివంగత ఎమ్మెల్యే నర్సిరెడ్డి ఇంటి దగ్గర ఉద్రిక్తత

ధన్వాడ: దివంగత మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి తనయుడు వెంకటేశ్వర్‌రెడ్డి 12వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం ధన్వాడకు వచ్చిన మాజీ మంత్రి గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణపై మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకానొక దశలో సహనం కోల్పోయిన రాంమోహన్ రెడ్డి గద్వాల నాయకులు ఎవరూ తాము వండిన అన్నం తిన రాదని, తమ ఇంటి చుట్టుపక్కల ఉండరాదని వెళ్లిపోవాలంటూ హెచ్చరించడంతో ఉద్రిక్తత నెలకొంది. మొదట రాంమోహన్ రెడ్డి సతీమణి సుచరిత, కుమారుడు చాణిక్యరెడ్డితో కలిసివచ్చి బస్టాండ్ దగ్గర తండ్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం తన మరదలు వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి లక్ష్మి, కుమారుడు సాయి అభిజయ్‌రెడ్డి, తల్లి రుక్మిణితో కలిసి వచ్చి నర్సిరెడ్డి ఘాట్ దగ్గర నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో శివకుమార్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. గత 11 ఏళ్ల నుంచి వేర్వేరుగా వచ్చి శ్రద్ధాంజలి ఘటించే రాంమోహన్ రెడ్డి, లక్ష్మీ వెంకటేశ్వర్‌రెడ్డి ఈసారి సమైక్యతా రాగం ఆలపించి కుటుంబ సభ్యులతో కలిసివచ్చి దివంగత నేతలకు శ్రద్ధాంజలి ఘటించారు. వీరి తర్వాత గద్వాల ఎమ్మెల్యే మాజీ మంత్రి డీకే అరుణ తన అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వచ్చి నర్సిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి సమాధులపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆమె నర్సిరెడ్డి ఇంట్లోకి వెళ్లి వాళ్ల నాన్న కూర్చునే కట్టపై బైఠాయించారు. ఇంతలో రాంమోహన్ రెడ్డి తాను కూర్చున్న స్థలం నుంచిలేచి గద్వాల నాయకుడు రాంచంద్రారెడ్డిని ఉద్దేశించి గద్వాల వాళ్ల శవ


ధన్వాడ సింగిల్‌విండో అధ్యక్షుడు నిరంజన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

రాజకీయాలు చేయడానికి ఇక్కడికి వచ్చారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేయగా ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా మాజీ మంత్రిని అనుసరించారు. దీంతో తమ కుటుంబం అంటే గౌరవం లేని వారు, తన తండ్రి ఫొటోలు పెట్టనివారు తమ ఇళ్లకు ఎలా వెళ్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇంటివైపు కదిలారు. ఈ విషయం గమనించి అరుణమ్మతో రాంమోహన్ రెడ్డి ఘర్షణ పడతారని ఆగ్రహించిన మాజీ ఎంపీపీ ఎడివెల్లి వెంకట్రామా రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు గడ్డంపల్లి హన్మంతు ఇంట్లోకి వెళ్లవద్దని రాంమోహన్ రెడ్డిని వారించినా ఆయన తన భార్య, కుమారుడితో కలిసి నేరుగా లోపలి ఇంట్లోకి వెళ్లారు. గద్వాల వారు తన అనుమతి లేకుండా ఎవరూ ఇంట్లో గానీ, బైటగానీ ఉండరాదని వెళ్లి పోవాలని స్పష్టం చేశారు. పోలీసులు గానీ, ఇతర నాయకులు గానీ ఇంట్లోకి రాకూడదని హుకుం జారీ చేశారు. తన సహచరులతో


ధన్వాడలో చిట్టెం నర్సిరెడ్డి ఇంట్లో బైఠాయించిన గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ

కలిసి అరుణమ్మ బైటి ఇంట్లోనే ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా కూర్చుండిపోయారు. ఒకానొక దశలో రాంమోహన్ రెడ్డి లోపలి ఇంట్లోంచి ఆవేశంతో బైటికి వచ్చేందుకు ప్రయత్నించగా వెంకట్రామారెడ్డి, హన్మంతులు గొడవపడవద్దంటూ వారించారు. ఇంతలోనే నర్సిరెడ్డి రెండో కుమార్తె సువర్ణ కూడా భర్తతో కలిసి ధన్వాడకు చేరుకున్నారు. కొద్దిసేపటి తర్వాత రాంమోహన్ రెడ్డి సతీమణి సుచరిత వచ్చి అరుణమ్మ పక్కన మౌనంగా కూర్చుకున్నారు. రాంమోహన్ రెడ్డి ఆవేశాన్ని గమనించిన అరుణమ్మ తన సమీపంలో కూర్చున్న మార్కెట్ మాజీ చైర్మన్ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డితోపాటు గద్వాల నాయకులను బైటికి పంపించారు. ఆమె మాత్రం ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా 3గంటలపాటు ఇంట్లోనే బైఠాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇదెక్కడ న్యాయమండి.. ఇంటి ఆడబిడ్డగా ఇంటికి రావడం నాన్న వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం నేరమా అంటూ ప్రశ్నించారు. బైటకు వచ్చిన రాంమోహన్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు నిరంజన్ రెడ్డిని ఉద్దేశించి గద్వాల నాయకులు గానీ, కాంగ్రెస్ నాయకులు ఇక్కడ భోజనాలు చేయరాదని 60ఏళ్ల ప్రజలను దోచుకున్న కాంగ్రెస్ వాళ్లకు ఇంకా బుద్ధి రాలేదా అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. అరుణమ్మతో రాంమోహన్ రెడ్డి గొడవ పడ్డాడనే విషయం తెలుసుకున్న వెంటనే ఆమె అనుచరులు నారాయణపేట, గద్వాల, మక్తల్ నుంచి ధన్వాడకు చేరుకొని 20 వాహనాల ఎస్కార్ట్‌తో అరుణమ్మను అక్కడి నుంచి తీసుకెళ్లారు.

18న నాగర్‌కర్నూల్‌కు మంద కృష్ణ మాదిగ రాక

కొల్లాపూర్: ఈ నెల 18న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రానునట్లు ఎమ్మార్పీఎస్ తాలుక ఇX చార్జి నాగులపల్లి లక్ష్మయ్య మంగళవారం తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహ ఆవరణలో ఎమ్మార్పీఎస్ తాలుక ముఖ్య కార్యక్తల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. వడ్డెమాX రాములు, పుట్టపాగ రాము, ఐదుమండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : లై

'ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వ పథకాలు'

పెద్దకొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని ఎంపీపీ వెంకటేశ్వరావు అన్నారు. మంగళవారం మండల పరిషX కార్యాలయంలో జొన్నలబొగుడ గ్రామానికి చెందిన మహిళలు ప్రేమీల, మంగమ్మ, శంకరమ్మలకు రెండు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. తహసీల్దార్ బి.అశోక్, వైస్ ఎంపీపీ గువ్వల రాములు, సీఐ ఏడుకొండలు, ఎస్ఐ రాములు, ఎంపీటీసీ ధర్మేందర్, ఇX చార్జి ఎంపీడీవో విజయకుమార్‌శర్మ, ఈవోపీఆర్డీ ఆజాద్, ఆధికారులు గణపతి, టీఆర్ఎస్ నాయకుడు అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పైరును నాశనం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి


చింతిస్తున్న రైతు

పెద్దకొత్తపల్లి: యాపట్ల గ్రామ శివారులో మొక్కజొన్న పంటను నాశనం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు గోపమ్మ, ఉత్తయ్యలు మంగళవారం విలేకర్లతో తెలిపారు. గ్రామ శివారులోని సర్వే నెంబ ర్ 311లో రెండెకరాల్లో మొక్కజొన్న సాగుచేసినట్లు యాపట్లకు చెందిన కృష్ణమ్మ, బాలయ్యల కూతురు గోపమ్మ ఆమె భర్త పెద్దఉత్తయ్య తెలిపారు. యాపట్ల గ్రామానికి చెందిన లక్ష్మయ్యగౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్ అనే వ్యక్తులు పైరును గుంటుకలతో నాశనం చేయడంతో లక్షరూపాయల ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పెద్దకొత్తపల్లి పోలీస్‌స్టేషX లో ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

సామూహిక సెలవును జయప్రదం చేయాలి

కొల్లాపూర్: సెప్టెంబర్ 1న అన్ని సంస్థల ఉద్యోగులు సామూహిక సెలవులు పెట్టాలని టీఎస్ సీపీ ఎస్ఈఏ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు బృంగి కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం కొల్లాపూర్ జడ్పీహైస్కూల్‌లో సీపీఎస్ ఉద్యోగుల అవగాహన సదస్సు, మేధోమథనం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బృంగి కృష్ణాప్రసాద్, జిల్లా అధ్యక్షుడు బీరం అమరేందర్‌రెడ్డిలు హాజరై మాట్లాడుతూ నూతన పెన్షX విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ఇలాంటి విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టాలని వారు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్షీనరసింహారావు, కోశాధికారి శ్రీనివాసులు, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు జి.వరప్రసాద్, పెంట్లవెల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు పీఆర్టీయూ మండల కార్యదర్శి జగX మోహX, యూటీఎఫ్ మండల కార్యదర్శి పురందర్‌గౌడ్, నాయకులు రబ్బాని, రాజేష్, అనిత, వరలక్ష్మి, ఈశ్వరయ్య, సుధాకర్. సందీప్, మల్లేష్, జాకిర్, గణేష్, రాజేశ్వర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

27న రౌండ్ టేబుల్ సమావేశం

కొల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 27న అన్ని ప్రతిపక్ష పార్టీలతో కలిసి కొల్లాపూర్‌లో రౌండు టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు వెల్లడించారు. స్థానిక కేఎల్ఐ అతిథిగృహ ఆవరణలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో టీడీపీ జిల్లా నాయకుడు పసుపుల నరసింహ, చంద్రశేఖర్ శెట్టి, కాంగ్రెస్ నాయకులు కాటం జంబులయ్య, వేణుగోపాల్ యాదవ్‌లు మాట్లాడుతూ కొల్లాపూర్ తాలుకాలో ప్రజా వ్యతిరేక విధానాలు, జరగని అభివృద్ధిపై రౌండు టేబుల్ సమావేశంలో చర్చిస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు, మేధావులు, విద్యార్థులు, యువజన సంఘాల నాయకులు హాజరు కావాలని వారు పిలుపు నిచ్చారు. సమావేశంలో టీడీపీ నాయకులు చంద్రయ్య, రామస్వామి, సుధాకర్, పిట్టల సుధాకర్, పుట్టపాగ రాములు తదితరులు పాల్గొన్నారు.

20న కవి సమ్మేళనం

కొల్లాపూర్ రూరల్: ఈ నెల 20న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సీఎX ఆర్ సేవాసదX లో మహాకవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి సాహిత్య విభాగపు జిల్లా కన్వీనర్ వేముల నారాయణ తెలిపారు. మంగళవారం కొల్లాపూర్ ఆర్ అండ్ బీ అతిథిగృహ ఆవరణలో కొల్లాపూర్ కవులు, రచయలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల నారాయణ మాట్లాడుతూ సాహిత్యం ఎప్పుడు పాలకులను, ప్రజలను జాగృతం చేసి సమాజాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగంగా ఉంటుందన్నారు. కొల్లాపూర్‌కు చెందిన కవులు, రచయతలు వేదాంతం మధుసూ దనశర్మ, డాక్టర్ గుడేలిశీనయ్య, ఎండి. ముస్తీఖీమ్, ఎండి.ముస్తఫా, ముమ్మి డి చంద్రశేఖరచారి, డాక్టర్ రామచందర్‌రావు, వేముల శేఖరయ్య, కోటయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వాయ్ పాపన్న జయంతిని జయప్రదం చేయాలి

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ఈ నెల 18న నిర్వహించనున్న సర్దార్ సర్వాయ్ పాపన్న జయంతిని విజయవంతం చేయాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు నారాయణగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌడ కులస్తులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

త్రివర్ణ పతాక రెపరెపలు


పెంట్లవెల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న చిన్నారులు


పెంట్లవెల్లిలో జెండాకు వందనం చేస్తున్న దృశ్యం


జాతీయ జెండాను ఎగుర వేస్తున్న తహసీల్దార్


కొల్లాపూర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతినేతలకు నివాళి అర్పిస్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్: దేశ 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గవ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛందసంస్థలు, ప్రజాసంఘాల కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. మహాత్ముల వేషధారణలో చిన్నారులు అలరించారు. టీఆర్ఎస్ కార్యాలయం వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటం జంబులయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద వైస్ ఛైర్మX ఎండి ఎక్బాల్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సరస్వతి, నగర పంచాయతీ కార్యాలయం వద్ద కమిషనర్ రామలింగం, పోలీస్ స్టేషX వద్ద సీఐ శ్రీనివాస్‌రావు ప్రభుత్వ కార్యాలయాల మందు ఆయా శాఖ అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. బీజేవైఎం కార్యకర్తలు ఆ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏబీవీపీ బీజేవైఎం, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో టీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ నాయకులతో పాటు పలు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు, నాయకులు పాలొన్నారు.

కొల్లాపూర్ రూరల్:మండలంలోని కుడికిళ్ల, ఎలూరు, సింగోటం, సోమశిల, నార్లాపూర్, ముక్కిడిగుండం తదితర గ్రామాల్లో నిర్వహించారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రమై పెద్దకొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు 20మీటర్ల జాతీయ జెండాతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పెద్దకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.అశోక్, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ వెంకటేశ్వరావు, పోలీస్‌స్టేషX ముందు ఎస్ఐ వెంకటరమణ, కస్తూర్బా పాఠశాల ముందు ప్రిన్సిపాల్ శారద, ఎమ్మార్సీలో ఎంఈఓ శ్రీనివాసులు, వ్యవసాయ కార్యాలయం ముందు ఏవో మధుశేఖర్, గ్రంథాలయం దగ్గర జిలాని బేగం, జాతీయ జెండాను ఎగర వేశారు.

కోడేరు:మండల కేంద్రమైన కోడేరుతో పాటు జనుంపల్లి, తీగలపల్లి, రాజపూర్, తదితర గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కోడేరు గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర సర్పంచX కవిత, సింగిల్‌విండో కార్యాలయంలో చిన్నారెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో రాజేశ్వరెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటేష్, మండల విద్యాధికారి కార్యాలయంలో ఇలియాస్, గురుకుల పాఠశాల ముందు ప్రిన్సిపాల్ ఆంజనేయులు, ప్రగతి విద్యానిలియం రాజు, బ్రియలింట్ స్కూల్‌వద్ద నరసింహాగౌడ్, వెలుగు కార్యాలయం ముందు పార్వతమ్మ, గ్రంథాలయం ముందు యాయియ, వైద్యశాలలో రాజశేఖర్, భాస్కర్‌రావు, గ్రామీణ బ్యాంకు వద్ద వెంకటేశ్వర్లు, ఆంధ్రాబ్యాంకు వద్ద ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణయ్య, జనుంపల్లి పంచాయతీ కార్యాలం వద్ద సర్పంచX భాగ్యమ్మ, తీగలపల్లి పంచాయతీ కార్యాలయం ముందు నిరంజనమ్మ, నిర్మల, బావాయిపల్లి పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచX వేణుగోపాల్ యాదవ్‌లు జాతీయ జెండాను ఎగర వేశారు.

పెంట్లవెల్లి:పెంట్లవెల్లి తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషX , సింగిల్‌విండో కార్యాలయం, వ్యవసాయ అధికారి కార్యాలయం, పశు వైద్యాధికారి కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం, మహిళా మండలి సమాఖ్య కార్యాలయం ముందర జాతీయ జెండాను ఎగర వేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచX కోట్ల సురేందర్, ఎంపీటీసీ పల్లెనాగరాజు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, వైస్ ఎంపీపీ బత్తిన రాధ, తహసీల్దార్ వెంకటరమణ, పశు వైద్యాధికారి వినయ్, ఎస్ఐ సైదయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు డిష్ శేఖర్, వార్డు సభ్యులు ఎర్రశీను, సింగిల్‌విండో ఛైర్మX ఖాజమైనోద్దిX , ఉప సర్పంచX భాస్కర్, తలారి హన్మంతX , ఆర్.వెంకటస్వామి, విద్యాకమిటీ ఛైర్మX కళ్యాణి, బి.రామకృష్ణ, కృపారం తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందని స్వాతంత్ర్య ఫలాలు

కొల్లాపూర్ రూరల్: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏండ్లు దాటిపోయినా స్వాతంత్ర ఫలాలు కింది వర్గాల దరికి చేరలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కొల్లాపూర్‌లో ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాలకు సమ న్యాయం జరగాలన్నారు. కేంద్రంలో పాలన చేస్తున్న బీజేపీ ప్రభుత్వం దేశభక్తి పేరిట పౌరులపై దాడులు చేస్తోందని ఆరోపించారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలను పెంచి పోషిస్తోందన్నారు. వివక్ష నానాటికీ పెరిగిపోతోందన్నారు. అట్టడు వర్గాలకు న్యాయం చేయకుండా ఎంత గొప్పలు చెప్పుకున్నా శూన్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల సీపీయం మండల కార్యదర్శి డి.ఈశ్వర్, పెంట్లవెల్లి మండల కార్యదర్శి కురుమయ్య, ఆవాజ్ మండల కార్యదర్శి ముంతాజ్, గిరిజన సంఘ మండల కార్యదర్శి ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


రామాపురంలో ఊరేగింపుగా వెల్తున్న భక్తులు

కొల్లాపూర్/పెంట్లవెల్లి: శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలను కొల్లాపూర్ శ్రీరామ మందిరం ఆలయం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామ మందిరం ఆలయం వద్ద యువకులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి తిలకించేందుకు మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమానికి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గాలి యావద్, వేణు గోపాల్ యాదవ్, బరిగెల సత్య నారాయణ యాదవ్, బిచ్చయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చైనా వస్తువులను బహిష్కరించాలంటూ బైక్ ర్యాలీ



సింగోటం(కొల్లాపూర్ రూరల్): చైనా దేశపు వస్తువులను బహిష్కరించాలని మంగళవారం మండల పరిధిలోని సింగోటం గ్రామంలో నేతాజీ యూతX క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. భారత దేశం నుంచి లక్ష కోట్ల ఆదాయం పొందుతూ శత్రుదేశమైన పాకిస్తాX కు మద్దతు ఇవ్వడంతోపాటు భారత దేశంపైకి కయ్యానికి చైనా కాలు దువ్వుతోందన్నారు. అందుకే చైనా దేశానికి చెందిన వస్తువులను నిషేధించాలని నినాదాలు చేస్తూ గ్రామంలో దాదాపు 125 బైక్‌లతో జాతీయ జెండాలను చేతబూని ర్యాలీ నిర్వహించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

- కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- ఆయా కార్యాలయాల్లో ఆవిష్కరించిన శాఖాధికారులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : కలెక్టరేట్‌లో 71వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఆర్డీఓ, భూ సేకరణ, ట్రెజరీ, వ్యవసాయశాఖ, డీఆర్‌డీఓ కార్యాలయాల అధికారులు ఆయా కార్యాలయాల ముందు మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

● 71వ భారత్X స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంద ర్భంగా కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ మంగళవారం ఉదయం 8.30 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పతాకానికి సెల్యూట్ చేసి జాతీయగీతాన్ని ఆలపించారు. కార్యక్రమానికి ముందుగా పోలీసులు చేసిన గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శివకుమార్‌నాయుడు, ఇన్X చార్జి ఆర్డీఓ కోట్ల వెంకటేశ్వర్, ఆర్డీఓ లక్ష్మి నారాయణ, ఏఓ ప్రేమ్‌రాజ్, సర్వే ల్యాండ్ రికార్డులు ఏడీ శ్యాం సుందర్‌రెడ్డి, ఎన్X ఐసీ డీఐఓ సత్యనారాయణమూర్తి, డీఎస్‌ఓ శారదప్రియదర్శిని, డీఎం బిక్షపతి, కలెక్టరేట్ సెక్షన్X సూపరింటెండెంట్లు సర్వే ల్యాండ్ రికార్డు డీఐఓలు శివకుమార్, ఎం.డి.మూస ఇతర కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

● ఆర్డీఓ కార్యాలయంలో..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్డీఓ లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతాన్ని ఆలపించి విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ నుస్రత్X సుల్తాన్X , సూపరింటెండెంటు బాలప్రసాద్‌తో పాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

● ట్రెజరీ కార్యాలయంలో..

జిల్లా ట్రెజరి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ వెంకయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

● కలెక్టరేట్‌లోని వ్యవసాయశాఖ కార్యాలయంలో..

వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారిణి సుచరిత మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో హౌజింగ్ కార్పొరేషన్X ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారావు, ఏడీ శర్మ, పార్వతి, ఏఓ రాంపల్లి, రేవతి రిటైర్డ్ ఉద్యోగి రఘురాములు, వెంకట్‌రాంరెడ్డి, మల్లేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

● భూసేకరణ కార్యాలయంలో..

భూసేకరణ కార్యాలయంలో ఉదయం స్పెషల్ కలెక్టర్ లచ్చిరామ్‌నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో మక్తల్ ఎస్‌డీసీతో పాటు కార్యాలయం డిప్యూటి తహసీల్దార్‌లు అక్తర్‌అలి, మదన్X భానుకిరణ్, సీనియర్ అసిస్టెంట్లు, బాజి, హాజిద్ జగదీశ్వర్‌రెడ్డి, ఖాలీద్, సిబ్బంది పాల్గొన్నారు.

● డీఆర్‌డీఓ కాంప్లెక్స్‌లో..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డీఆర్‌డీఓ కాంప్లెక్స్‌లో ఉదయం 8.35 గంటలకు డీఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి జాతీయ పతకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఓ, సాంఘిక సంక్షేమశాఖ ఈడీ విజయకుమార్, బీసీ వెల్ఫేర్, ఈడీ విద్యాసాగర్‌రావు, మైనారిటీ సూపరింటెండెంట్ బక్క శ్రీను, సత్యమ్మ డీఆర్‌డీఏ డీపీఎం నాగమల్లిక, శారద, లక్ష్మయ్య, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో ...

రాజేంద్రనగర్: ఎస్పీ కార్యాలయ ఆవరణలో ఎస్పీ రెమా రాజేశ్వరి మంగళవారం జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో యోధులు పోరాడి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, వారి త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీస్‌శాఖ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ భాస్కర్, సీఐ గిరిబాబు పాల్గొన్నారు.

● జిల్లా జైలు ఆవరణలో..

జిల్లా జైలు ఆవరణలో ఖైదీలతో కలిసి జైలు సూపరింటెండెంట్ దశరథరాంరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఖైదీలకు మిఠాయిలు పంచి పెట్టారు.

జనరల్ ఆస్పత్రిలో మువ్వన్నెల జెండాకు వందనం..

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, మెడికల్ కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాల యాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా. రాంకిషన్X జెండా ఎగరవేసి జాతీయ నాయకులను నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కూడా జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి ఆర్ఎంవో డా. శ్రీనివాస్‌రాజ్, ఆయా విభాగాల హెచ్X వోడీలు డా. పరంజ్యోతి, డా. సుమిత్ర, డా. జీవన్X కుమార్, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ భీంరెడ్డి, మెడికల్ కళాశాల నుంచి వైస్ ప్రిన్సిపల్ డా. సునంధిని, డా. కిరణ్, ఆయా విభాగాల హెచ్X వోడీలు తదితరులు పాల్గొన్నారు.

● జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా డీఎంఅండ్‌హెచ్X వో డా. హరిశ్చంద్రరెడ్డి జెండాను ఎగరవే శారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. శశికాంత్X , డా. రజిని, డా. రాంచందర్‌రావు, డా. శ్రీదర్‌రెడ్డి, మాస్‌మీడియా అధికారి వేణుగోపాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

● రెడ్‌క్రాస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

జిల్లా రెడ్‌క్రాస్ భవనంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ ఛైర్మన్X మద్ది అనంతరెడ్డి జాతీయ జెండాను ఎగర వేశారు.అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వ ర్యంలో జిల్లా క్లబ్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనాథశరణాలయంలో రెడ్‌క్రాస్ కోశాధికారి యాదయ్యగుప్త జెం డాను ఎగురవేశారు. అనాథపిల్లలకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మాజీ ఛైర్మన్X మనోహర్‌రెడ్డి, కార్యాలయం సూపరింటెండెంట్ గాంధీ, సిబ్బంది, రెడ్‌క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు పండుగ....

పాలమూరు: 71స్వాతంత్ర్యదినోత్సవ వేడకులను పాలమూరు పట్టణంలో ప్రజలు, ఉద్యోగులు, ప్రజాసంఘాలు, టీఎన్X జీవోస్, టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం 8.45నిమిషాలకు టీఎన్X జీవోస్ భవనం ఎదుట జిల్లా గౌరవ అధ్యక్షుడు జి.రాజేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.రామక్రిష్ణారావు, కె.శంకర్, శ్రీధర్‌గౌడ్, ఆర్.చంద్రానాయక్, ప్రభాకరాచారి, యం.సాయిలుగౌడ్, చంద్రకాంత్X రెడ్డి , అంజయ్య, కె.బాలకిషన్X , వెంకట్రామిరెడ్డి, బి.వెంకటస్వామి, సాజిదా సికిందర్, సౌభాగ్య, సత్యమ్మ, కె.ఎల్ సత్యవతి పాల్గొన్నారు.

● విద్యుత్ భవన్‌లో..

జిల్లా కేంద్రంలోని విద్యుత్X భవన్X లో 71స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎస్‌ఈ కార్యాలయంలో ఎస్‌ఈ కె.రాముడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో డీఈటీ వి.రామిరెడ్డి, డీఈ బి.నవీన్X కుమార్, శ్రీకాంత్X , సమ్మయ్య, బాలచంద్రుడు, రామాంజనేయులు, ఖుర్షీద్ జహాన్X , సుధ, స్వామి, రాచంద్రనాయక్, షాహెద్‌అలీ, జగన్X , నరేశ్X , ఏడీఈ యశోధ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. విజిలెన్Xస కార్యాలయంలో ఎస్‌ఐ ఎస్.లక్ష్మి నారాయణ, డీపీఈ కార్యాలయంలో ఏఈ(టి)రపీ, ట్రాన్Xస్కో కార్యాలయంలో ఎస్‌ఈ దీపక్ పతాకాన్ని ఆవిష్కరించారు.

● బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో..

బీఎస్‌ఎన్X ఎల్ టెలికాం మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యాలయంలో మంగళవారం డీజీయం భాషావలి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈ హేమ లత, ఎస్‌డీఈ శ్రీనివాసులు, ఏఓ బురానుద్దీన్X , నాయకులు క్రిష్ణయ్య, రాజారత్నం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

● మున్సిపల్ ఇంజనీర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో..

మునిసిపల్ ఇంజనీర్స్ ఆసోసియేషన్X ఆధ్వర్యంలో మంగళవారం 71జాతీయ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. పతాకాన్ని అధ్యక్షుడు కె.శ్రావణ్‌కుమార్ ఎగురవేశారు. బంగారు తెలంగాణలో ఇంజనీర్స్ అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యదర్శి పి.శ్రీనివాసులు, కె.ఈశ్వరయ్య, కొట్ల చంద్రయ్య, సభ్యులు పాల్గొన్నారు.

● మెప్మా ఆధ్వర్యంలో..

మున్సిపల్ ఆవరణలోని మెప్మా కార్యాలయం దగ్గర పీడీ గోపాల్ జాతీయ పతాకాన్ని మంగళవారం ఉదయం ఎగురవేశారు. అనంతరం ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో టీఎల్‌ఎఫ్ అధ్యక్షురాలు అనిత, యాదమ్మ, విజయలక్ష్మి, సీఓలు వరలక్ష్మి, హేమలత, ఎస్‌హెచ్X జీ, ఎస్‌ఎల్‌ఎప్, టీఎల్‌ఎప్ సంఘాల నాయకులు, మెప్మా సిబ్బంది రాజేశ్X , ప్రసాద్, రాధ, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో జెండాను ఎగురవేస్తున్న కలెక్టర్



నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఆర్డీఓ లక్ష్మీనారాయణ



జనరల్ ఆస్పత్రిలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న డా. రాంకిషన్X



టీఎన్X జీవోస్ ఎదుట దేశభక్తుల చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు



విద్యుత్X భవన్X లో జెండా ఎగురవేసి మాట్లాడుతున్న ఎస్‌ఈ రాముడు

సినిమా సమాచారం

మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	గౌతమ్ నంద
వెంకటాద్రి	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర గోల్డ్	నిన్నుకోరి..
శ్రీనివాస	వాసూకి
మహేశ్వరి	అర్థరాత్రి హత్యలు
శ్రీకృష్ణ	ముబారక్X

కూరగాయల ధరలు



టమాట	50	క్యాప్సికమ్	50
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	60	బిర్నీస్	46
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	30	ఆలుగడ్డ	16
క్యాబేజి	20	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	14

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుత్X అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆప్‌రేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్‌ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్‌ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటు న్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804



మక్తల్‌లో ఉట్లు పగులకొట్టిన యువకులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం, తదితరులు

ఘనంగా పాల ఉట్లు

మక్తల్: స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయంలో కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం సాయంత్రం పాల ఉట్ల కార్యక్రమం ఘనంగా జరిగింది. సాయంత్రం 6గంటలకు స్వామివారిని ఆలయం నుంచి పల్లకీలో ఊరేగింపుగా తీసుకు వచ్చి పాల ఉట్ల స్తంభానికి పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక యువకులు పాల ఉట్లను పగులగొట్టేందుకు పోటీ పడ్డా రు. ఉట్టు పగులగొట్టిన యువకులకు పీసీసీ సభ్యుడు కె.శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో వెండి కడియాలను బహూకరించారు. కార్య క్రమంలో ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు కొండయ్య, మార్కెట్ చైర్మ న్ నర్సింహాగౌడ్, జడ్పీటీసీ వాకిటిశ్రీహరి, రవిశంకర్‌రెడ్డి, రాజశే ఖర్‌రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కోల వెంకటేష్, స భ్యులు కుమ్మరి నర్సిములు, ఈసరిబాబు, కుర్మయ్య, కావలి తా యప్ప, మామిళ్లకిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

కర్నెలో ఆకట్టుకున్న బండమీద పాల ఉట్లు..

మండలంలోని కర్నె గుంటి రంగస్వామి దేవాలయం వద్ద కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవమూర్తి విగ్రహాలను పల్లకీలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దేవాలయం ఆవరణలో ఉట్లను కొట్టేందుకు యు వత పోటీ పడ్డారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్‌గౌడ్, వీఆర్వో విజ య్, అర్చకులు ప్రహ్లాద్, పాండు, ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివా సులు, సభ్యులు ఈడ్గి కిష్టప్పగౌడ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

చిట్టెం ఆశయాలను కొనసాగిద్దాం

● ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి



మక్తల్‌లో చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి

మక్తల్: దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలను కొన సాగిద్దామని ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి అన్నారు. మంగళ వారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కొత్త కాంప్లెక్స్ వద్ద చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి, నివాళ్లు అర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, టీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, రవి శంకర్‌రెడ్డి, కావలిశ్రీహరి, సూర్యప్రకాష్, రాజేష్‌గౌడ్, కుమ్మరిరవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గుప్తా, జడ్పీ టీసీ వాకిటి శ్రీహరి, ఉపసర్పంచ్ కట్టాసురేష్, బోయ రవి, గణేష్, అక్కల సత్యనారాయణ, జి.నర్సిములు, నాగేందర్ తదితరులున్నారు.

చైనా వస్తువులు దహనం

మాగనూర్: ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో చైనా వస్తువులను దహనం చేసి మాట్లాడారు. నవ భారత్ నిర్మాణం కో సం 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 2022 నా టికి భారతదేశ ప్రజలు నవభారత్ నిర్మాణం కోసం కలిసికట్టుగా పనిచేయాలని సీఎం సందేశాన్ని చదివి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం లో ఏబీవీపీ మండల కన్వీనర్ కృష్ణయ్య, దేవప్ప, మారుతి, రమేష్, ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

● ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
● జాతీయ జెండాలను ఎగురవేసిన అధికారులు



కృష్ణలో తహసీల్ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ యతీరాజ్



మక్తల్‌లో తహసీల్ వద్ద జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ ఓంప్రకాష్

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

మక్తల్: మక్తల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు, పరిధిలోని మండలాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మక్తల్ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ భాగ్యచంద్రకాంత్ గౌడ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పద్మమ్మ, తహసీల్‌లో తహసీల్దార్ ఓంప్రకాష్, పీఎస్‌లలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డులో చైర్మన్ నర్సింహాగౌడ్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ గౌతంచవాన్ , జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ భాస్కర్, ఐబీలో డిప్యూటీ విజయానంద్, పేట క్రాస్‌రోడ్డు వద్ద టీఆర్ఎస్ నాయకుడు నీలప్ప, ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు జెండాలను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ వాకిటి శ్రీహరి, వైస్ ఎంపీపీ సునిత, బీజేపీ రాష్ట్ర నాయకుడు కొండయ్య, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గుప్తా, గాజులఆశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చైతన్య విద్యామందిర్‌లో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. పంచదేవ్‌పాడ్ పాఠశాలలో తిరుమల ట్రేడర్స్ ఆధ్వర్యంలో యజమాని కార్తీక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు.

మాగనూర్‌లో : మండల పరిషత్‌లో ఎంపీపీ అంజనమ్మపాటిల్, తహసీల్‌లో తహసీల్దార్ వెంకటేశ్వర్‌గుప్తా, పీఎస్‌లో ఎస్సై వెంకట్‌నారాయణ, పంచాయతీలో సర్పంచ్ పూలావతి, ఎమ్మార్సీలో ఎంఈఓ గోపాల్‌రాజు, గ్రంథాలయంలో కృష్ణయ్య, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ గణేష్‌రెడ్డి, సింగిల్ విండోలో అధ్యక్షుడు సూగురప్ప, ఎస్సీ బాలుర హాస్టల్‌లో పాషా, హైస్కూల్‌లో హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం శివరాజ్, పీహెచ్‌సీలో డాక్టర్ సంజీవ్, ఇండియన్ గ్యాస్ వద్ద జడ్పీటీసీ సరిత, ఐకేపీ కార్యాలయం వద్ద మహిళ సమాఖ్య అధ్యక్షురాలు దమయంతి, టీఆర్ఎస్, కాంగ్రెస్, ఏబీవీపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సరిత మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ జనార్దనమ్మ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయులు, రాంచందర్‌గౌడ్, రాము, వాకిటిశ్రీనివాసులు, బీజేపీ నాయకులు అశోక్‌గౌడ్, మారెప్ప, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణలో : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యతీరాజ్, పంచాయతీ వద్ద సర్పంచ్ మహాదేవ్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ వెంకటేష్, పీఎస్‌లో బి.రామకృష్ణ, రైల్వే పీఎస్‌లో హెడ్‌కానిస్టేబుల్ మహేష్, జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నాగరాజు, ఆర్టీఐ చెక్ పోస్టువద్ద ఎంవీఐ ఎర్రస్వామి, ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం రామలింగప్ప, కస్తూర్బాలో ప్రిన్సిపాల్ ఆషాఖాద్రితో పాటు, ఆయా గ్రామాల్లోని పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ మునాఫ్, జవహర్‌లాల్, శివశంకర్, కువ్వర్‌జీ, సోమశేఖర్‌గౌడ్, శివరాజ్‌పాటిల్, పార్టీల నాయకులు రాజప్పగౌడ్, విజయ్ కుమార్‌గౌడ, మౌని, సిద్దిలింగారెడ్డి, రాజు, రసూల్, రాంచందర్, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నర్వలో : మండల పరిషత్‌లో ఎంపీపీ మణెమ్మ, తహసీల్‌లో తహసీల్దార్ జయసుధ, పీఎస్‌లో ఎస్సై శివకుమార్, పంచాయతీలో సర్పంచ్ స్వాతి, ఎమ్మార్సీలో ఎంఈఓ బాల్‌రాజ్, గ్రంథాలయంలో భారతి, సింగిల్ విండోలో అధ్యక్షుడు చుక్కలింగారెడ్డి, హైస్కూల్‌లో హెచ్‌ఎం విజయ్‌భాస్కర్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం హన్మంత్‌రెడ్డి, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సిద్దప్ప, కేజీవీబీలో ప్రిన్సిపాల్ పావని, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏఈ శ్రీకాంత్, ఏపీజీవీబీ బ్యాంకు వద్ద మేనేజర్ సంపత్‌కుమార్, అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ డి.లక్ష్మి, ఎంపీటీసీ సంధ్య, ఉపసర్పంచ్ సుమిత్రమాసన్నగౌడ్, అఖిలపక్షం నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, శేఖర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో: మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పద్మావతి, తహసీల్ వద్ద తహసీల్దార్ తిరుపతయ్య, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ రాజేష్‌ఖన్నా, మహిళ సమైఖ్య వద్ద అధ్యక్షురాలు లావణ్య, పశు వైద్య కార్యాలయం వద్ద, డాక్టర్ మహదేవ్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ నరేష్‌చంద్ర, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై విజయ్‌కుమార్, గురుకులం వద్ద ప్రిన్సిపాల్ ఉషారాణి, సింగిల్ విండో కార్యాలయం వద్ద అధ్యక్షుడు నారాయణ్ రెడ్డి, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ కృష్ణయ్య, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ భాస్కర్, హాస్టల్ వద్ద వార్డెన్ విజయ్‌కుమార్‌తో పాటు, ఆయా గ్రామాల్లో సర్పంచులు జెండావిష్కరణలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన జెండా ఆవిష్కరణల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

మద్దూర్‌లో: మండల పరిషత్ ఎదుట ఎంపీపీ సంగీతశివకుమార్, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ జ్ఞానేశ్వర్, పోలీసుస్టేషన్ ఎదుట ఎస్సై శీనివాస్‌రావు, ఎమ్మార్సీ ఎదుట ఎంఈవో గోపాల్‌నాయక్, ప్రభుత్వ కళాశాల ఎదుట ప్రిన్సిపాల్ హన్మంతు, అలాగే మండలంలోని పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల ఎదుట సర్పంచులు జెండావిష్కరణలు చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు సాయప్ప, వెంకటయ్య, మహదేవ్, శివరాజ, బుగ్గప్ప, మహిమూద్, గణపతి, శ్రీనివాస్, వీరేష్‌గౌడ్, జగదీష్, ఈరణ్ణ, మహేందర్, మైపాల్‌గౌడ్, ఖయ్యూం, ఆంజనేయులు, చాంద్‌పాష, వేణుగోపాల్, సమద్, సిద్రామప్ప తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్ పీఎస్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై విజయ్‌కుమార్

కోస్గిలో...

కోస్గి రూరల్: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 71వ పంద్రాగస్టు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తుల వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నారు.



మద్దూర్‌లో పరిషత్ ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సంగీత శివకుమార్



మార్కెట్ కార్యాలయంలో జెండాను ఎగుర వేస్తున్న మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్



నర్వలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

త్యాగధనుల సేవలు మరువలేనివి

● ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ● కళకళలాడిన కార్యాలయాలు, పాఠశాలలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, విద్యా సంస్థలు స్వచ్ఛ సేవ సంస్థలు, యువజన సంఘాల కార్యాలయాల్లో ఘనంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

● జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీఈఓ సోమిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

● జిల్లా యువజన క్రీడ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. క్రీడాకారులు పాల్గొన్నారు.

● జిల్లా కేంద్రంలోని న్యూప్రేమ్‌నగర్‌లో గల లిటిల్ రోజ్ హైస్కూల్‌లో 71 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున ప్రభాతభేరి నిర్వహించారు.అనంతరం పాఠశాలలో కరస్పాండెంట్ హెచ్ . రాంచందర్‌జీ, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయమ్మ, ఉపాధ్యాయులు, వీరేందర్‌జీ, జయ,నవనీత్ , రియాజ్, జీకే. ప్రత్యూష, హెచ్ . సరోజ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

● జిల్లా కేంద్రంలోని దయానంద విదాయ మందిర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ మురళీధర్‌రావు, ఆర్యసమాజ్ అధ్యక్షులు భరద్వాజ్, ప్రిన్సిపల్ నర్సింహారెడ్డి, ఘనశామ్‌జీ, అశోక్‌సాకరే, జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

● జిల్లా కేంద్రంలోని న్యూగంజ్‌లో గల ఆదిత్య స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట స్కూల అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్, సింగిల్ విండో అధ్యక్షులు కొరమోని వెంకటయ్య, ప్రిన్సిపాల్ రవికుమార్, మీనరుక్మిణి, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

● జిల్లా కేంద్రంలోని లుంబిని పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రిన్సిపాల్స్ పురుషోత్తం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో డీఐఈఓ శంకర్‌నాయక్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు .

● పట్టణంలోని షాషాబ్‌గుట్టలో గల మదరసాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మౌలానా అబ్దుల్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషదారణతో కాలనీలో ప్రభాత్ భేరీ నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శైలజ, మేనేజింగ్ డైరెక్టర్ అతహర్ అహ్మద్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆయా పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో..

క్లాక్‌టవర్/ మహబూబ్‌నగర్ టౌన్/ పాలమూరు : స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ మహబూబ్‌నగర్ బ్రాంచి , వీరనేతాజి యువజన సంఘం, ఓల్డ్ పవర్‌హౌజ్, టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, ఆమ్‌ఆద్మీ, సీపీఎం, సీపీఐ, వివిధ పార్టీల ఆధ్వర్యంలో, ఎఫ్ఎంసీజీలో, ప్రధాన మంత్రి జన ఔషద మెడికల్స్ టే, కెమిస్ట్స్‌డ్రగ్గిస్ట్‌అసోసియేషన్ , బార్‌అసోసియేషన్ కార్యాలయంపై, నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో, నవాబ్ 5వ నవాబ్‌మీర్ మహబూబ్ అలీఖాన్ బహదూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కార్మిక శాఖ, హార్టికల్చర్, వ్యవసాయ, పశువైద్యశాఖ, మత్స్యశాఖ , మార్కెట్‌యార్డు మార్కెటింగ్, ఏరువాక కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు మాట్లాడారు. ఆయా కార్యక్రమంలో సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


లుంబిని పాఠశాల విద్యార్థుల ప్రభాతభేరి


హౌసింగ్‌బోర్డులోని సర్వేపల్లి రాధాకృష్ణ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థు ప్రభాతభేరి


మహబూబ్‌నగర్ ఆంధ్రజ్యోతి ఎడిషన్ కార్యాలయంలో జరిగిన జెండావిష్కరణలో పాల్గొన్న సిబ్బంది


మున్సిపాలిటీలో జెండాను ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ రాధ, తదితరులు


సీపీఐ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న నాయకులు


జెండాకు వందనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు


జెండాకు వందనం చేస్తున్న టీడీపీనాయకులు


జెండాకు వందనం చేస్తున్న బీజేపీ నాయకులు


జెండాను ఎగురవేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

అశ్లీల చిత్రాలకు అడ్డుకట్ట వేయాలి

● చైతన్య మహిళా సంఘం

పాలమూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అశ్లీల చిత్రాలకు, అశ్లీల ఇంటర్‌నెట్‌లకు అడ్డుకట్ట వేయాలని చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీదేవి, దీప్తిలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాల ఎదుట సీఎంఎస్ ఆధ్వర్యంలో అశ్లీల చిత్రాలను నిషేధించాలని సంతకాల సేకరణ చేపట్టారు. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు అవుతున్నప్పటికీ మహిళలకు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వటం లేదన్నారు. మహిళను కేవలం శృంగారానికి మాత్రమే పనికివచ్చే మనిషిగా చూడటం, అశ్లీలమైన చిత్రాలు తీయడం, మహిళ గౌరవానికి భంగంకలిగే విధంగా చిత్రించడం దారుణమన్నారు. సినిమాల్లో వస్తున్న అశ్లీలదృశ్యాలపై సెన్సార్‌బోర్డు ప్రత్యేకదృష్టి పెట్టి అడ్డుకట్టవేయాలన్నారు. ప్రభుత్వం ఇంటర్‌నెట్‌లో అశ్లీల చానళ్లను నిషేధించాలని సంతకాల సేకరణ చేపట్టామన్నారు. కార్యక్రమంలో దీపిక, భావన, మహేశ్వరి, సునీత, తదితరులు పాల్గొన్నారు.


సంతకాలు చేస్తున్న సంఘం నాయకులు, విద్యార్థినులు

సీసీ కెమెరాల నిఘాతో నేరాల అదుపు : మంత్రి

మహబూబ్‌నగర్ క్రైం: సీసీ కెమెరాల నిఘాతో నేరాలను మరింత కట్టడి చేయవచ్చని మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలో ప్రధాన రహదారులు, కా లనీలలో 95 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తూ వాటికి సంబందించిన కమాండ్ కం ట్రోల్ రూమ్‌ను ఎస్పీ కార్యాలయం లో ఏర్పాటు చేశారు. మంగళవారం మంత్రి లక్ష్మారెడ్డి కంట్రోల్‌రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకేంద్రంలో పెరుగుతున్న కాలనీలు, జనాభా, వాహనాల రద్దీ నేప థ్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణంలో ఇటువంటి సదూపాయాల వలన పోలీ సులకు అదనపు శక్తి లభించడమే కా కుండా కొంతమేర పని ఒత్తిడి తగ్గడం వల్ల సమాజానికి మేలు జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రెమా రాజేశ్వరి కంట్రోల్ రూమ్ పనితీరు గు రించి మంత్రికి వివరించారు. కార్యక్ర మంలో జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్, జెసి శివకుమార్ నా యుడు, డీఎస్పీ భాస్కర్, ఎస్‌బి సీఐ గిరి బాబు, కంట్రోల్ కమాండ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య, ఐటీ కోర్‌టీం సభ్యులు రియాజ్ అహ్మద్, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


సీసీ టీవీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

లోకాయపల్లిలో ఘనంగా పాల ఉట్లు

నారాయణపేటరూరల్: మండల పరిధిలోని ఎక్లాస్‌పూర్ శివారు లోకాయపల్లి వేణుగోపాల స్వామి ఆలయంలో పాల ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, గోమాత పూజలను నిర్వహించారు. అంతకు ముందురోజు రాత్రి శ్రీకృష్ణుడి డోలారోహణం కన్నుల పండుగగా జరిగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు కుర్మన్న, అధ్యక్షుడు బాలప్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్‌పాండురెడ్డి, రఘువీర్ యాదవ్, శశికాంత్‌యాదవ్, నర్సిములు యాదవ్, కౌన్సిలర్‌లు గోపాల్‌యాదవ్, రామలక్ష్మమ్మ, మొసట్ జ్యోతి, వివిధ పార్టీల నాయకులు సరాఫ్‌కృష్ణ, కె.నర్సింహారెడ్డి, గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..


పేట సబ్ కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సబ్ కలెక్టర్, అధికారులు, నేతలు


దన్వాడలో 50 మీటర్ల జెండాతో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

నారాయణపేట/టౌన్: భారతదేశ 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. దేశభక్తిని కొనియాడుతూ ఒక్కొక్క పాఠశాలవారు ఒక్కొక్క రీతిన ఈ వేడుకలను నిర్వహించుకున్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య, మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ గందె అనసూయ, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ బండి వేణుగోపాల్, సింగిల్ విండో కార్యాలయంలో విండో చైర్మన్ సత్యయాదవ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మణెమ్మ, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ మధుసూదన్ గౌడ్, ఎస్‌ఎల్‌డీసీలో ప్రిన్సిపల్ డా.రజిత సింహారెడ్డి, కుమ్మరివాడ అర్బన్‌హెల్త్ సెంటర్, బీసీకాలని అర్బన్ హెల్త్‌సెంటర్లలో కోఆర్డీనేటర్లు బండి వేణుగోపాల్, డీప్యూటీ డీఎం హెచ్ ఓ డా.సౌభాగ్యలక్ష్మి, ఆర్టీసీ డిపోలో మేనేజర్ బిక్షునాయక్, ఏరియా ఆసుపత్రిలో సూపరిండెంట్ మీనాక్షి, సాయి పబ్లిక్ స్కూల్‌లో కరెస్పాండెంట్ లలిత నర్సింహారెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో డివిజన్ సహాయ సంచాలకులు సక్ర్యనాయక్, పళ్లలో యువ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించగా, కృష్ణవేణిలో ప్రిన్సిపాల్ బాలకిష్టారెడ్డి, లిటిల్ స్టార్‌లో ఉమా మనోహర్ గౌడ్, సెంటర్ చౌక్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో నాయకుడు రుద్ర సము ద్రం రాములు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెం డాను టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కోట్ల రాజా వర్దన్ రెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో నియోజక వర్గ ఇన్ చార్జీ సరాఫ్ కృష్ణ, టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బోయ లక్ష్మణ్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమాలలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రతంగ్ పాండురెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గందె అనసూయ, వైస్‌చైర్మెన్ నందు నామాజీ, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్రామారెడ్డి, అఖిలపక్షం నాయకులు డా.పి.నర్సింహారెడ్డి, సరాఫ్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. అప్పిరెడ్డిపల్లి, లక్ష్మీపూర్, అంత్వార్, బోయిన్‌పల్లి, కొల్లంపల్లి, కోటకొండ, జాజాపూర్, అప్పక్‌పల్లి, కోటకొండ, తదితర గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ధన్వాడ మండలంలో వివిధ గ్రామాలలో 71వ ప్రందాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్‌లో డీప్యూటీ తహసీల్దార్ రాధా రమణ రావ్, మండల పరిషత్ దగ్గర ఎంపీపీ లకాకలు శశికళ, సింగిల్ విండో దగ్గర నిరంజన్‌రెడ్డి, పంచాయతీ దగ్గర సర్పంచ్ ఇందిర, పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్‌ఐ జానకీ రాంరెడ్డి, జూనియర్ కళాశాల దగ్గర ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వీవర్స్ సోసైటి దగ్గర అధ్యక్షుడు మాకం సత్యనారాయణ, ఆసుపత్రిలో డా.బాలాజీరావు, ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సుదర్శన్, సంగీతలు జెండాను ఆవిష్కరించారు.

దామరగిద్దలో మండల కేంద్రంతో పాటు అన్నీ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ నరేష్, పంచాయతీలో సర్పంచ్ రవీంద్రనాథ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కిష్టప్ప, తహసీల్దార్ కార్యాలయంలో బాలాజీ, ఎమ్మార్సీలో ఎంఈఓ వెంకటయ్య, శాఖ గ్రంథాలయంలో సర్పంచ్ రవీందర్‌నాథ్, పీహెచ్‌సీలో డాక్టర్ అపర్ణ, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం కృష్ణవేణి ఉర్దూ మీడియంలో మహ్మద్ మీరా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటమ్మ భీమయ్యగౌడ్, ఎంపీపీ కిష్టప్ప, ఉపసర్పంచ్ లక్ష్మణ్, మాజీసర్పంచి శరణ్ నాయక్, ఎం.అశోక్, ఏబీవీపీ నాయకులు పార్టీల నాయకులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరికల్ మండల కేంద్రంతో పాటు అన్నీ గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్, సీఐ కార్యాలయంలో సీఐ సోమనాథం, పీఎస్‌లో ఎస్‌ఐ జములప్ప, పంచాయతీలో సర్పంచ్ లక్ష్మీ రామస్వామి, గ్రంథాలయంలో మల్లికార్జున్ , వీఆర్వో కార్యాలయంలో వీఆర్వో గోవర్దన చారీ, యువక మండలి కార్యాలయంలో అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, యూకో, ఎస్‌బీహెచ్ , గ్రామీణ బ్యాంకులో మేనేజర్లు. బాలుర, బాలికల పాఠశాలలో ఆయా పాఠశాల హెచ్ ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

శక్తిపీఠంలో గోపూజ

నారాయణపేటటౌన్: శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉట్లపండుగను పురస్కరించుకొని స్థానికంగా శక్తిపీఠంలో వ్యవస్థాపకుడు స్వామి శాంతానంద్ పురోహిత్ మార్గదర్శనంలో పట్టణ ఆర్యవైశ్య, వాసవి క్లబ్, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం గోపూజను నిర్వహించారు. గోపూజ ద్వారానే గోపాలుడు ప్రసన్నుడు అవుతాడని గోపూజ లేనిది శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగ పూర్తి కాజాలేదని ఉద్బోదించారు. ఆర్యవైశ్య సంఘం వారు చక్కటి కార్యక్రమం నిర్వహిస్తు హింధూ సమాజానికి స్పూర్తిగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ప్రవీణ్, కవిత, జోన్ చైర్మన్ శ్రీధర్, రఘునాథ్, లక్ష్మీకాంత్ , ఆనంద్, అవినాష్, గంగాధర్, రఘు, సత్యం, బస్వరాజ్, నవీన్ , రాంనరేష్, తదితరులు పాల్గొన్నారు.

కోటకొండలో బోరు డ్రిల్లింగ్

నారాయణపేటరూరల్: మండల పరిధిలోని కోటకొండ గ్రామంలోని 12వ వార్డులో మంగళవారం బోరు డ్రిల్లింగ్ చేయించారు. వార్డులో కొంతకాలంగా నీటి ఎద్దడి నెలకొనగా ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసినా తాగు నీరు సరిపడక పోవడంతో స్పందించిన సర్పంచ్ కెంచె అనసూయ బోరు డ్రిల్లింగ్ చేయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వేపూరిరాములు, వెంకట్రాములుగౌడ్, చెన్నప్ప, వెంకట్రాములు, డి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవు పోస్టర్ విడుదల

నారాయణపేటరూరల్: సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ సెప్టెంబర్, ఒకటో తేదీన సామూహిక సెలవుతో నిరసనను వ్యక్తంచేస్తున్నట్లు టీఎస్‌సీపీఎస్‌ఈఎ జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ ముందు ఇందుకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసంఘం ఉద్యోగులు రాజశేఖర్, మహిమూద్, భాస్కర్‌రెడ్డి, వై.జనార్దన్‌రెడ్డి, శేర్‌కృష్ణారెడ్డి, గోవింద్‌రెడ్డి, రఘువీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిట్టెం నర్సిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డిలకు ఘన నివాళ్లు

నారాయణపేట: స్థానికంగా ఉన్న దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి, తనయుడు చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా వారివిగ్రహాలకు వెంకటేశ్వర్‌రెడ్డి తనయుడు సాయి అభిజయ్‌తో పాటు టీఆర్ఎస్‌నేత కుంబం శివకుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్ చార్జీ సరాఫ్ కృష్ణ, టీఆర్ఎస్ నాయకులు డా.పి.శ్రీనివాస్‌రెడ్డి, ఘన్ శ్యాం ధరక్, కోఆప్షన్ ఎండీ గౌస్, టీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు వేర్వేరుగా మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారిసేవలను కొనియాడారు. కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులు బండి వేణుగోపాల్, సదాశివరెడ్డి, హంసరాజ్, జలీల్, గందె రవి, సర్ఫరాజ్, తదితరులు పాల్గొన్నారు. ధన్వాడలో మాజీ మంత్రి గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి తండ్రి తనయుడి కోటపక్క వీధిలోని ఘాట్లను సందర్శించి సమాధులపై పుష్ప గుచ్చాలు ఉంచి వేర్వేరుగా నివాళ్లు అర్పించారు. ధన్వాడ బస్టాండ్ దగ్గర నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఇరువురు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కుమార్తెలు సువర్ణ, డీసీఎంఎస్ చైర్మన్ నిజాంపాషా, మక్తల్ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జెండా పండుగకు పంచాయతీ భవనం కరువు


దేవాలయం ముందు నిర్మిస్తున్న పంచాయతీ భవనం ముందు జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్, గ్రామస్థులు

నారాయణపేటరూరల్: ప్రతిసారి స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా జెండా పండుగను నిర్వహించుకునేందుకు ఆగ్రామంలో పంచాయతీ భవనమై కరువైంది. దీంతో ప్రతి సారి ఈపండుగలకు ఆంజనేయ స్వామి దేవాలయం వేదికగా మారుతుంది. మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగే సంఘటన ఇది. ఈగ్రామంలో గతం నుంచీ పంచాయతీ కార్యాలయం లేదు. ఇప్పుడు గుడిముందు భాగంలో నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణం ముందే జెండాను సర్పంచ్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. వచ్చేసారైనా భవనం పనులు పూర్తై జెండా పండుగను నిర్వహించుకుందామని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.

మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం : కృష్ణాదిత్య

నారాయణపేటటౌన్: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరాణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య అన్నారు. మంగళవారం పంద్రాగస్టును పురస్కరించుకొని స్థానికంగా ఎనిమిదో వార్డులో మొక్కలునాటి ఆ కాలనీ వాసులకు ప్రతి ఒక్కరికీ మొక్కలను పంపిణీ చేశారు. అదేవిధంగా అగ్ని మాపక కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్ , మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజా వర్ధన్ రెడ్డితో పాటు టీఆర్ఎస్ నాయకులు పాల్గొని మొక్కలను నాటారు. అలాగే లోకపల్లి సంస్థానంలోని గోపాల స్వామి ఆలయం ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్ , మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజా వర్ధన్ రెడ్డితో పాటు టీఆర్ఎస్ నాయకులు పాల్గొని మొక్కలను నాటారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కెడెట్లు పాల్గొన్నారు.

కమనీయంగా పాల ఉట్ల వేడుకలు..

నారాయణపేట: నారాయణపేటలో మంగళవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పాల ఉట్లను పగులగొడుతు యువతతో పాటు చిన్నారులు గోపిక శ్రీకృష్ణ వేషాధారణతో నృత్య ప్రదర్శనలు కోలాహలం మధ్య కమనీయంగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు అంబారాన్ని అంటాయి. మిత్రమండలి ఆధ్వర్యంలో చౌక్‌బజార్‌లో 25అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన పాల ఉట్టిని ఎస్ఎస్‌కే సమాజ్ యువకులు పగులగొట్టారు. వివిధ పాఠశాలల చిన్నారులు వేషాధారణలు, కోలాటాలు పురవీధుల గుండా కొనసాగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్ , సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, బులియన్ మర్చంట్ అధ్యక్షుడు హరినారాయణ భట్టడ్, మిత్రమండలి సభ్యులు ఆనంద్‌ఘట్, కమీషనర్ సురేష్‌లు బహుమతులు అందజేశారు. సెంటర్‌చౌక్ బజార్‌లో ఉత్సవాలు కొనసాగడంతో దామరగిద్ద మార్గంలో వాహనాల రాకపోకలు మూడు గంటలపాటు నిలిచిపోయాయి. కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు, అఖిలపక్షం నాయకులు, వీహెచ్‌పీ, యువజన సంఘాల సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధాన కూడళ్లో పోలీస్ బందోబస్తును ప్రత్యేకంగా ఏర్పాటుచేసి పహారా కాశారు.


పాల ఉట్టిని పగులగొడుతున్న ఎస్ఎస్‌కే సమాజం సభ్యులు

స్థానిక బ్రహ్మణ్‌వాడీ కృష్ణ మందిర్‌లో ఆలయ అర్చకులు మంజూనాథ్‌జోషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, క్షత్రియ సమాజ్‌తో పాటు భక్తులు పాల్గొని భజన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆనంద్‌ఘట్, ప్రకాష్‌భట్టడ్, వద్ది నారాయణ, వెంకట్రాములు, గోవింద్ పసారీ, నికేతన్ వాల్వేకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. మరికల్ మండలంలోని కన్మనూర్, చిత్తనూర్, తీలేర్, మాదారం, మరికల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను మంగళవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.


పేట సెంటర్ చౌక్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా ఆంజనేయ స్వామి ఆకుపూజ, అన్నదానం

ధన్వాడ: ధన్వాడలోని కంచుకోట వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం బీజేపీ జిల్లా క్రమ శిక్షణ విభాగం చైర్మన్ జుట్ల గోవర్ధన్ గౌడ్, వెంకటేశ్వరమ్మ దంపతులు పురోహితుల మంత్రోశ్చణలతో ఆంజనేయ స్వామి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాంచంద్రయ్య, ఎంపీసీటీ మల్లయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, పాండు రంగయ్య గౌడ్, నాయకులు జట్రం రాములు గౌడ్, లక్ష్మయ్యగౌడ్, సురెందర్, సురెందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత వాటర్ ప్లాంట్ ప్రారంభం

ధన్వాడ: ధన్వాడ మండలంలోని హనుమాన్ పల్లి గ్రామంలో ఎంపీ జితెందర్ రెడ్డి కోటా కింద రూ.2.50లక్షల వ్యయంతో ఏర్పాటు చేసినా సురక్షిత వాటర్ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ గోకరి గాయత్రి మంగళవారం ప్రారంభించి ఆమె మాట్లాడారు. ప్లాంట్ ద్వారా ప్రతి కుటుంబానికి రెండు కడవల నీరు ఉచితంగా అందిస్తామని అదనపు నీటికోసం కడవకు రూ.5 చొప్పున వసూలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ , స్థానిక నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జయహో

పంద్రాగస్టు వేడుకలు జిల్లాలో మంగళవారం అంబరాన్నంటినయ్. ఊరూ.. వాడా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభాతభేరితో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నయ్. మంత్రి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముఖ్యోపన్యాసం చేశారు.


సీఎం చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డును అందుకుంటున్న గండీడ్ మండల స్టాఫ్ నర్సు జయమ్మ


ఎస్పీ కార్యాలయంలో వందనం చేస్తున్న ఎస్పీ రెమా రాజేశ్వరి


కలెక్టర్ రొనాల్డ్‌రోస్ కూతురితో మాట్లాడుతున్న మంత్రి

ఆర్‌డబ్ల్యూఎస్ శకటం



విద్యార్థుల కరాటే ప్రదర్శన


గొర్రెలను పరిశీలిస్తున్న మంత్రి తదితరులు



వేదికపై మంత్రి లక్ష్మారెడ్డి, జడ్పీ చైర్మన్ భాస్కర్, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎస్పీ రెమా రాజేశ్వరి

ప్రథమ బహుమతి పొందిన హరిత రథం శకటం




గిరిజనుల నృత్యం


గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి




స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం


మయూరి హరితవనంలో వద్ద రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాకం


పాలమూరు ఇసుక ప్రదర్శన


ఆకట్టుకున్న పోతరాజు నృత్యం


హాజరైన ఉద్యోగుల కుటుంబీకులు, నేతలు



అవార్డు గ్రహీతలు



డి.భిక్షపతి- ఆఫీస్ సబార్డినేట్, మత్స్యశాఖ | రేణుక- ఐసీడీఎస్, సీడీపీవో,యం.నగర్ అర్బన్ | శాంతిరేఖ- ఐసీడీఎస్,సీడీపీవో, మహబూబ్‌నగర్ రూరల్ | నర్మద- ఐసీపీఎస్, మహబూబ్‌నగర్ | సునీత- అంగన్ వాడీ టీచర్, చౌదర్‌పల్లి | అంజమ్మ- అంగన్ వాడీ టీచర్, నారాయణపేట | రాజేశ్వరి- సూపర్‌వైజర్, ఐసీడీఎస్,మక్తల్ | శ్రీనివాస్‌రెడ్డి- ఎంవీఐ, డీటీవో, మహబూబ్‌నగర్ | బాల్‌రాజ్-వీఆర్వో, మహబూబ్‌నగర్ | రాఘవేందర్‌రెడ్డి - హోంగార్డు, డీటీవో,మహబూబ్‌నగర్ | చంద్రశేఖర్-సహాయకార్యదర్శి, నా.పేట మార్కెట్ కమిటీ | హర్షవర్ధన్ - ఏఈఓ, వ్యవసాయశాఖ, మూసాపేట | సి.బాలన్న-ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్, మహబూబ్‌నగర్ | ఏ.బాలరాజు- ఎక్సైజ్ ఎస్ఐ, కోస్గి | విజయ్‌కుమార్ - ఎక్సైజ్ కానిస్టేబుల్, మహబూబ్‌నగర్ | డాక్టర్ నిషిత- గైనకాలజిస్టు, జిల్లా ప్రధానాస్పత్రి



డా.జికే సింధూరి-గైనకాలజిస్టు, జిల్లా ప్రధానాస్పత్రి,యం.నగర్ | అనిత-స్టాఫ్ నర్సు, జిల్లా ప్రధానాస్పత్రి, యం.నగర్ | అనురాధా - రీసోర్స్‌పర్సన్ , మెప్మాపీడీ, యం.నగర్ | సీహెచ్ సైదులు - సివిల్‌సప్లయీస్ కార్పొరేషన్ అకౌంటెంట్ | బి.కృష్ణకుమార్‌గౌడ్- సీనియర్ అకౌంటెంట్, డీటీఓ ఆఫీస్ | సంతోష్- అసిస్టెంట్ డెవలప్‌మెంట్ అధికారి, చేనేత, టెక్స్‌టైల్స్ | జీకే నవీన్ కుమార్-జూనియర్ అసిస్టెంట్, జిల్లా పంచాయతీ కార్యాలయం | కే.జ్ఞానేశ్వర్-పంచాయతీ కార్యదర్శి, సల్లోనిపల్లి | కే.కరుణశ్రీ-సూపరింటెండెంట్, జడ్పీ కార్యాలయం | జయమ్మ- ఏపీవో, ఉట్కూరు | ఇందిర- ఫీల్డ్ అసిస్టెంట్, బైరంపల్లి, మిడ్జిల్ | పి.సుధీర్‌కుమార్ - ఏపీఎం, అడ్డాకుల | జి.రేణుకాదేవి-బీసీగర్ల్స్ హాస్టల్ సంక్షేమాధికారి,మద్దూరు | బాబూరావు- బీసీ బాయ్స్‌హాస్టల్ సంక్షేమాధికారి, కోయిలకొండ | ఆర్‌వీ కృష్ణుడు- ప్రోగ్రాం మేనేజర్, ఎన్ సీఎల్‌పీ,మహబూబ్‌నగర్ | కే.అంజనేయులు -సీనియర్ అసిస్టెంట్, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, జడ్చర్ల





గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు



ఎంపీ కవిత, తదితరులు

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్

జెండా ఊంఛా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు





చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.





గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?


ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్
3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు
4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్
5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు
7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్
8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949
11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65
12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని
13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్
14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్
15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం
16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు


కొమ్ము సుందర్‌రాజు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8
18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం
19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం
21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)
23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ
25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)
26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ
28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ
30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24
32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002
33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ
35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ
36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)
37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)
38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ
39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)
40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ
41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ
42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)
43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ
44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ
45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ
46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ
47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్
49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్
50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్ ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN SPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN GPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC CINEMAS కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

జగదాంబ - ఘట్‌కేసర్ శ్రీప్రేమ - తుక్కుగూడ

కృష్ణ సినిమా - నాగారం సెలక్ట్ - మచ్చబొల్లారం

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి

సాయిపూజ - సూరారం

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్

లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్


నూతన ఇసుక పాలసీ



ఊట్కూర్ చెక్‌పోస్టు వద్ద ఇసుక ట్రాక్టర్లకు గుర్తింపు రంగులు వేస్తున్న దృశ్యం

- పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాను ఎంపిక చేసిన అధికారులు
- రిజిస్టర్ చేసుకున్న ట్రాక్టర్ల గుర్తింపునకు గులాబీ,ఎరుపు రంగులు
- ట్యాక్సీ క్యాబ్‌ల తరహాలో జీపీఎస్‌తో ట్రాక్టర్లకు సమాచారం
- దూరాన్ని బట్టి మారనున్న ఇసుక ధర

ఊట్కూర్ : రోజురోజుకు పెరుగుతున్న ఇసుక డిమాండ్.. ఇసుక అక్రమ రవాణను అడ్డుకునేందుకు ప్రభుత్వం జిల్లా వ్యాపితంగా నూతన ఇసుక రవాణా విధానాన్ని తీసుకొచ్చింది. ఇసుక వ్యాపారంతో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుండటంతో పకడ్బందీగా అమలు చేసేలా ఈ కొత్త పద్ధతిని తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ఇసుకను తీసుకోవడాని అనుమతి కోసం ప్రతి ట్రాక్టర్‌కు తహసీల్దార్ ఖాతాకు వేయి యాభై రూపాయలు ఆయా పంచాయతీ కార్యదర్శుల పేర పదకొండు వందల యాభై రూపాయల డీడీని చెల్లించి తీసుకునేవారు. ఇసుకను తీసుకునే వారికి రూ.3500ల నుండి దూరం బట్టి రూ.5వేలవరకు విక్రయించేవారు. దీనివల్ల ఓ ట్రాక్టర్‌కు అనుమతి తీసుకుని అనుమతి లేని చోట నుండి ఎక్కువ సంఖ్యలో ఇసుకను తరలించి సొమ్ము చేసుకునేవారు. ఇలా జిల్లా వ్యాపితంగా జరుగుతున్నా అక్రమాల సమాచారంతో ప్రభుత్వం నూతన పాలసీని తీసుకొచ్చింది. కొత్త విధానం ఇప్పటికే పెద్దపల్లి జిల్లాలో అమలు చేయగా ఇపుడు మహబూబ్‌నగర్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నారు. కొత్త విధానం ప్రకారం ఇసుక రవాణ చేసే ట్రాక్టర్లు స్యాండ్ మెనేజ్‌మెంట్ సొసైటీ పేరిట 15 వేల రూపాయల డీడీని తీసి ట్రాక్టర్ ఆర్సీని ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలను జత చేసి ఇచ్చి ముందుగా రిజిష్టర్ చేసుకోవాల్సి ఉంది. అనంతరం మరో 10వేల రూపాయలు డీడీ కట్టి జీపీఎస్ ట్యాగింగ్ చేసుకోవాలి. అనంతరం అధికారులు ఇసుకను తరలించే ట్రాక్టర్‌గా గుర్తిస్తూ గులాబీ, ఎరుపు రంగులను వేస్తారు. ట్రాక్టర్ యజమానికి ప్రతి కిలోమీటర్‌కు రూ.55రూాలు, లేబర్‌చార్జీలు రూ.200లు చెల్లిస్తారు. డబ్బులన్నీ యజమాని ఖాతాలో వేస్తారు. ఇసుక కావాల్సిన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ట్యాక్సీ క్యాబ్‌ల తరహాలో జీపీఎస్ ద్వారా ట్రాక్టర్లకు సమాచారంతో పాటు ఇంటి చిరునామా అందుతుంది. ట్రాక్టర్ ఇసుకను తీసుకెళ్లి కావల్సిన వారికి చేరవేస్తారు. ఇసుక రేటును స్లాబుల వారీగా కిలో మీటర్ దూరం బట్టి నిర్ణయించారు. మండల కేంద్రంలో దాదాపు పదిహేను టాక్టర్లు ఇసుక రవాణ చేస్తుండగా ఇప్పటివరకు ముగ్గురు మాత్రమే రిజిస్టర్ చేసుకున్నారు. రిజిస్టర్ చేసుకోకుండా ఇసుకను తరలించే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. నూతన విధానంతోనైనా అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడుతుందేమో చూడాలి..













దీర్ఘకాలిక సెలవుల్లో ఎస్పీ

● నాగర్‌కర్నూల్ ఎస్పీకి ఇన్‌చార్జి బాధ్యతలు



మహబూబ్‌నగర్ క్రైం: జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి దీర్ఘకాలిక సెలవులో వెళుతున్నారు. వ్యక్తిగత కారణాల రీత్యా ఆమె విదేశాలకు వెళుతున్నారు. ఇందుకోసం ఆరునెలల కాలం దీర్ఘకాలిక సెలవు కోరగా, రెండు నెలల సెలవులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఒకట్రెండు రోజుల్లో ఆమె ఇక్కడ్నుంచి రిలీవ్ అయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఆమె స్థానంలో నాగర్‌కర్నూల్ ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. కాగా, ఎస్పీ రెమా రాజేశ్వరి దాదాపుగా మళ్లీ ఇక్కడకు వచ్చే అవకాశాలు లేకపోవడంతో కొత్త ఎస్పీని నియమిస్తారా?, లేక ఇన్‌చార్జినే కొనసాగిస్తారా? అన్న విషయం తేలాల్సి ఉంది.

సమర్థవంతంగా విధులు

జిల్లా ఎస్పీగా రెమా రాజేశ్వరి ఏడాది మూడునెలల పాటు పనిచేసి సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. 2016 మే 25న ఆమె ఉమ్మడి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే జిల్లాలో పోలీస్ రిక్రూట్‌మెంట్ అతి కీలకమైన కృష్ణా పుష్కరాలు చేపట్టారు. ఆ తర్వాత జిల్లాల విభజన అనంతరం ఆయా జిల్లాలకు సిబ్బంది కేటాయింపుల విషయంలో ఆమె క్రియాశీలక పాత్ర పోషించారు.

కలెక్టర్ క్యాంపు ఆఫీస్‌లో

ఆత్మీయ సమ్మేళనం

రాజేంద్రనగర్: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ కలెక్టర్ బంగ్లాలో జిల్లా అధికారులతో ఆత్మీయ సమ్మేళనం, తేనేటీ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా జడ్జి వెంకటకృష్ణ సతీ సమేతంగా హాజరయ్యారు. బాలభవన్ చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు, గిన్నీస్‌బుక్ అవార్డు గ్రహీత హరిప్రసాద్‌చే మిమిక్రీ, సత్యం మ్యాజిక్‌షోను ఏర్పాటు చేశారు. సతీసమేతంగా వచ్చిన జిల్లా అధికారులకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్పీ రెమా రాజేశ్వరి దంపతులు, జాయింట్ కలెక్టర్ శివకుమార్‌నాయుడు, నారాయణపేట సబ్‌కలెక్టర్ కృష్ణఆదిత్య, డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ పీడీ జగదీశ్వర్‌రెడ్డి, అటవీశాఖ అధికారి గంగారెడ్డి, వెటర్నరీ అధికారి దుర్గయ్య, మత్స్యశాఖ అధికారి ఖదీర్‌అహ్మద్, డీపీఆర్‌ఓ పాండురంగారావు, మెప్మా పీడీ గోపాల్‌నాయక్, డీపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మిమిక్రీ చేస్తున్న హరిప్రసాద్



ఆత్మీయ సమ్మేళనానికి వస్తున్న ఎస్పీ దంపతులు

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

● సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో యూనిట్ల పంపిణీ

మహబూబ్‌నగర్ సంక్షేమం (భగీరథకాలనీ): బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ని సందర్శించారు. అనరంతం బీసీ, ఎస్సీ కార్పొరేషన్ తో పాటు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో సబ్సిడీపై మంజూరు చేసిన పరికరాలను మంత్రితో పాటు, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, కలెక్టర్ రొనాల్డ్‌రోస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేశారు. బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వంద శాతం సబ్సిడీతో నాలుగు ఆటోలను పంపిణీ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 13మందికి గాను నలుగురికి ఆటోలు, ఏడుగురికి డైరీ, ఒకరికి పాడి ఆవులు, ఒకరికి టెంట్ హౌస్, ఒకరికి సెంట్రింగ్, ఒకరికి మిల్క్ చిల్లింగ్ సెంటర్ ఇలా మొత్తం 13మందికి రూ.33 సబ్సిడీ ద్వారా 75 శాతం సబ్సిడీపై పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 22 హెచ్ పీ మినీ ట్రాక్టర్లు-3, రోటవేటర్లు పంపిణీ చేశారు. వికలాంగుల, వయోవృద్ధులు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదు మంది వికలాంగులకు ట్రై సైకిళ్లను ఇచ్చేందుకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివకుమార్‌నాయుడు, డీఆర్‌ఓ కె.వెంకటేశ్వర్లు, ఆర్డీఓ లక్ష్మినారాయణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, డీఆర్‌డీఏ పీడీ, వివిధ శాఖల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

● పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి

నవాబ్‌పేట: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సాకల్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ధ్వజస్తంభం ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరైయ్యారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తోందని, రాబోయే 2019 ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రీడిజైన్ ల పేరుతో ప్రాజెక్టులను మారుస్తూ కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో స్థానిక నాయకులు శేఖరయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి

ఇంటింటికి కేంద్ర పథకాలు అందాలి

● బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి

నవాబ్‌పేట: కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి చేర్చేందుకు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాకర్లపాడు గ్రామంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశాలకు వారు ముఖ్య అతిథిగా హాజరై, ప్రసంగించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రంలో పథకాలు బీద ప్రజలే లక్ష్యంగా అమలవుతుండగా రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలంటూ చెప్పుకోవడం తగదన్నారు. కార్యక్రమంలో బాలాజీ రాంమోహన్ , మండల అధ్యక్షుడు బాలస్వామి, ప్రధాన కార్యదర్శి కొల్లి నర్సింహ్మా, సత్యం, అమ్మాపూర్ నర్సింహులు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాంతికుమార్

జాతీయ స్థాయి పోటీల్లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

మిడ్జిల్: హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో రెజుకాయి షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మిడ్జిల్ కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు కేజీబీవీ ఎస్‌వో రోజా, కరాటే మాస్టర్ కిరణ్‌నాయక్‌లు మంగళవారం తెలిపారు. ఈనెల 13, 14న నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలకు కేజీబీవీ నుంచి రేణుక, మౌనిక, శిరీషలు కటాస్ విభాగంలో పాల్గొని బంగారు పతకాలు సాధించగా, స్వప్న, కవిత, చిట్టిలు వెండి, స్వప్న, నవనీత, సుమలీలు కాంస్య పతకాలు సాధించినట్లు వారు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజ, విజయ, గీత, మణి, ధనలక్ష్మీ, శిరిష, కృష్ణవేణి, అజిత తదితరులున్నారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో మాస్టర్లు



కొత్తపల్లి గ్రామంలోని శివలింగాన్ని జలదిగ్బంధం చేసిన గ్రామస్థులు

వరుణదేవుని కరుణ కోసం.. విగ్రహాల జలదిగ్బంధం

మిడ్జిల్: వరుణదేవుని కరుణకోసం మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని శివలింగం, హనుమాన్ విగ్రహాలను గ్రామస్థులు మంగళవారం జలదిగ్బంధం చేశారు. అనంతరం ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీశైలం, నాయకులు సుదర్శన్‌రెడ్డి, డోలుశ్రీను, సాయిబాబా, నర్సింహ్మా, రాఘవేందర్ తదితరులున్నారు.